
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 23, జూన్ 2025 16 పేజీలు





జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ప్రభాతవార్త : గత ప్రభుత్వము 2020 సంవత్సరంలో భూ సమస్యల పరిష్కారం నిమిత్తం ధరణి పోర్టల్ ప్రవేశపెట్టి అమలు చేసింది. ఎక్కడ చూసినా సమస్యలు పుట్టుకొచ్చాయి. భూ సమస్యల పరిష్కారం నిమిత్తం ఎంతో మంది రైతులు నానావస్థలు పడ్డారు.




# ప్రారంభమైన పరిశీలన

2 లో..

మండల స్థాయిలో తాసిల్దారు కార్యాలయం నుండి ఆర్డిఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి ఆ తర్వాత హైదరాబాద్ రెవెన్యూ కార్యాలయానికి రైతులు చెప్పులు అరిగేలా తిరిగారు. అయినప్పటికీ భూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో సంవత్సరాల తరబడి వేచి చూశారు. పట్టా భూములు సీలింగ్ భూములుగా ధరణి పోర్టల్ లో చూపించడం కార్యాలయాల చుట్టూ తిరిగినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో సమస్య పరిష్కారానికి ఎదురుచూస్తూ వచ్చారు.

ముగిసిన భూ భారతి రెవెన్యూ సదస్సులు.. మండల స్థాయిలో విభజన ఆగస్టు 15 నాటికి సమస్యల పరిష్కారం

# గిరిజన ప్రజలను దోచుకుంటున్న పట్వారీలు, ఫారెస్టు గార్డులు

- పట్వారీల వ్యవస్థను బలపరుస్తున్న విష్ణుదేవ్ ప్రభుత్వం - అణచివేతకు గురైన ప్రజలు ప్రజా ఉద్యమాన్ని, ప్రతిఘటన చర్యలను తీవ్రతరం చేయండి - మావోయిస్టు పార్టీ కుంట ఏరియా కమిటీ కార్యదర్శి దుల్లా

2 లో..









# చెరువు శిఖం కబ్జాదారులకు నోటీసులు

## శిఖం భూమి కబ్జా పై తహశీల్దార్ కి సమాచారం ఇచ్చిన ఇరిగేషన్ అధికారులు


## శిఖం భూమి కబ్జాదారులకు నోటీసులు అందజేసిన తహశీల్దార్

## ఆక్రమణదారులపై చర్యలకు ఎస్హెచ్ఓలో ఫిర్యాదు చేసిన తహశీల్దార్

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,**

శుక్రవారం ప్రభాత వార్త దినపత్రికలో పతాక శీర్షికలో ప్రచురితమైన "చెరువు శిఖం భూమి దర్జాగా కబ్జా" కథనంపై స్థానిక ఇరిగేషన్ అధికారులు ఉప్పల నరసయ్య చెరువులో సుమారు పది సంవత్సరాల క్రితం నుండి కబ్జాదారుల చెరలో ఉన్న శిఖం భూముల విముక్తికి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందుకు కదిలారు. కబ్జాదారుల చెరువులో ఉన్న శిఖం భూములను కాపాడాలని తహశీల్దార్ కి సమాచారం ఇచ్చారు. ఈ ఘటనపై స్పందించిన తహశీల్దార్ ఉప్పల నరసయ్య చెరువు శిఖం భూములు కబ్జా చేసిన కబ్జాదారులకు నోటీసులు అందించారు. చెరువు శిఖం భూమి కబ్జా చేసిన కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు కూడా తహశీల్దార్ తెలిపారు. మంగళవారం తహశీల్దార్, ఇరిగేషన్ అధికారులు, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్, విద్యుత్ శాఖ అధికారులతో సంయుక్తంగా ఉప్పల నరసయ్య చెరువుని సందర్శించి అక్కడి అక్రమాలపై జాయింట్ సర్వే నిర్వహిస్తారని సమాచారం ఉంది. అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు చేపడుతూ ఉప్పల నరసయ్య చెరువు శిఖం భూములు పరిరక్షణకు కట్టుబడి ఆయకట్టు సాగుదారులకు న్యాయం జరిగేలా చేస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా కొరకరాని కొయ్యగా మిగిలిన ఉప్పల నరసయ్య చెరువు శిఖం భూములు కబ్జా ఘటనను ప్రభాత వార్త పతాక స్థాయిలో జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించే విధంగా కృషి చేసినందుకు ఆయకట్టు రైతాంగం ప్రభాత వార్త కథనాన్ని ప్రశంసలతో ముంచేత్తారు.





GOVERNMENT OF TELANGANA
IRRIGATION & CAD DEPARTMENT

From
Sri.R.Ravi Kumar, M.Tech.,
Deputy Executive Engineer,I&CADD,
Irrigation Division No.2, Sub-Division.No.3,
Akulavarighanapuram,Eturnagaram,
Mulugu District.

To
Mandal Revenue Officer,
Mangapet Mandal,
Mulugu District.

Lr.No.DEE/Irr.Div-2/Sub-Divn.No.3/Akngpr/TS / 48 Dt: 21 -06-2025.

Sir,

Sub: I&CAD Dept.- News item published in Vaarta Daily paper as "చెరువు శిఖం భూమి దర్జాగా కబ్జా" on Dt:20-06-2025 pertains to Uppala Narsaiah Cheruvu, Mangapet Mandal - submission of Information for taking action regarding Encroachments - Regarding.

***

With reference to the subject cited above, as per the instructions of Irrigation Department Higher Authorities the site was inspected by the department field staff. After enquiring with the farmers it came to know that the submergence of uppala Narsaiah cheruvu was encroached long back by the villagers about 10 years ago.

Further it is noticed that, electrical poles carrying power lines also erected in the submergence area and electrical Transformer was installed in the surplus course area.

In this regard I request the Mandal Revenue Officer, Mangapet Mandal to conduct Joint inspection along with Irrigation Department to find out actually encroached area as per revenue records. And to take necessary action on the encroached persons to restore the tank.

This is submitted for favour of information and further necessary action.

Yours Faithfully,

Deputy Executive Engineer, I&CADD,
Irrigation Division No.2, Sub-Division.No.3
Akulavarighanapuram, Eturnagaram
Mulugu District.

Received
21 JUN 2025



వార్త
20 Jun 2025 - Page 1

చెరువు శిఖం భూమి దర్జాగా
కబ్జా
2లో..

# గిరిజన ప్రజలను దోచుకుంటున్న పట్వారీలు, ఫారెస్టు గార్డులు

## - పట్వారీల వ్యవస్థను బలపరుస్తున్న విష్ణుదేవ్ ప్రభుత్వం -

## అణచివేతకు గురైన ప్రజలు ప్రజా ఉద్యమాన్ని, ప్రతిఘటన చర్యలను తీవ్రతరం చేయండి

## - మావోయిస్టు పార్టీ కుంట ఏరియా కమిటీ కార్యదర్శి దుల్లా

**ములుగు క్రైం బ్యూరో ప్రభాతవార్త :**

ప్రజా వ్యతిరేక అటవీ రక్షకులు మరియు పట్వారీల దోపిడీ మరియు దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని మరియు ప్రతిఘటన చర్యలను తీవ్రతరం చేయండి అంటూ సీపీఐ (మావోయిస్టు) పార్టీ కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి దుల్లా పేరిట ఆదివారం కుంట బ్లాక్‌లోని కుంట, గొల్లపల్లి, కిష్టారాం, చింతగుఫా, పోలంపల్లి, డోర్నపాల్, ఎర్రబోర్, భెజ్జి పోలీస్ స్టేషన్ల అంతర్భాగాలలో పనిచేస్తున్న ఫారెస్ట్ గార్డులు, పట్వారీలను హెచ్చరిస్తూ లేఖ విడుదల చేశారు. ఆ లేఖలో ఈ విధంగా పేర్కొని ఉంది...

బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్ట్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నక్సల్ నిర్మూలన, అభివృద్ధి పేరుతో పోలీసు శిబిరాలు/పోలీస్ స్టేషన్లను తెరిచి రోడ్డు వంతెన నిర్మాణ పనులు చేపడుతున్నాయని, మరోవైపు, అటవీ రక్షకులు, పట్వారీలు లోతట్టు ప్రాంతాలలోని గ్రామాల్లోకి ప్రవేశించి, పోలీసు బలగాలను ఉపయోగించి సామాన్య ప్రజల నుండి డబ్బును దోచుకుంటున్నారని, పట్వారీలు గ్రామం నుండి గ్రామానికి వెళ్లి 40 సంవత్సరాలుగా మూసివేయబడిన భూమి నుండి డబ్బును వసూలు చేస్తున్నారని, కొత్త పట్వారీని నిర్మించడం పేరుతో డబ్బును దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇటీవల, భేజ్జి పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని బందర్‌పదర్, రామనగరం, పొంటా భేజ్జి వంటి గ్రామాల్లోని భూములను కొలిచి డబ్బులు వసూలు చేశారని, అటవీ రక్షకుడు వెదురు, అడవులను నరికి గ్రామసభ అనుమతి లేకుండా రవాణా చేయడం ప్రారంభించారని పేర్కొన్నారు. ఒకరి భూమిని, అడవులను ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బెదిరిస్తున్నారని, మొత్తంమీద, గిరిజనులు స్థానికుల నుండి శిక్షగా డబ్బు, మద్యం, కోడి, మేక, పందిని కూడా డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న ఈ స్థానభ్రంశం, దోపిడీ, అణచివేత పేదలలో ఆగ్రహాన్ని సృష్టిస్తోందని, అందువల్ల, పైన పేర్కొన్న అన్ని రకాల దోపిడీ, అణచివేత మరియు నిరంకుశత్వాన్ని మా కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) కొంటా ఏరియా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. అటవీ గార్డులు, పట్వారీల దోపిడీ, దోపిడీకి వ్యతిరేకంగా సామూహిక ఉద్యమం, ప్రతిఘటనను తీవ్రతరం చేయాలని, నీరు, అడవి, భూమిని కాపాడటానికి మరియు ఆత్మగౌరవ జీవితాన్ని గడపడానికి మరియు వర్గ పోరాటంలో భుజం భుజం కలిపి ముందుకు సాగాలని అన్ని అణచివేతకు గురైన విజ్ఞప్తి చేస్తుందని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక బిజెపి విష్ణు దేవ్ సాయి ప్రభుత్వానికి, అటవీ గార్డులు, పట్వార్ల దోపిడీకి వ్యతిరేకంగా సామూహిక ఉద్యమం, ప్రజా ప్రతిఘటనను నిర్వహించండి అంటూ ఆ లేఖ ద్వారా పిలుపునిచ్చారు.

# ప్రారంభమైన పరిశీలన

## ముగిసిన భూ భారతి రెవెన్యూ సదస్సులు

## మండల స్థాయిలో విభజన ఆగస్టు 15 నాటికి సమస్యల పరిష్కారం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ప్రభాతవార్త :** గత ప్రభుత్వము 2020 సంవత్సరంలో భూ సమస్యల పరిష్కారం నిమిత్తం ధరణి పోర్టల్ ప్రవేశపెట్టి అమలు చేసింది. ఎక్కడ చూసినా సమస్యలు పుట్టుకొచ్చాయి. భూ సమస్యల పరిష్కారం నిమిత్తం ఎంతో మంది రైతులు నానావస్థలు పడ్డారు. మండల స్థాయిలో తాసిల్దారు కార్యాలయం నుండి ఆర్డిఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి ఆ తర్వాత హైదరాబాద్ రెవెన్యూ కార్యాలయానికి రైతులు చెప్పులు అరిగేలా తిరిగారు. అయినప్పటికీ భూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో సంవత్సరాల తరబడి వేచి చూశారు. పట్టా భూములు సీలింగ్ భూములుగా ధరణి పోర్టల్ లో చూపించడం కార్యాలయాల చుట్టూ తిరిగిన ఎప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో సమస్య పరిష్కారానికి ఎదురుచూస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి రాగానే ధరణి పోర్టర్ను బంగాళాఖాతంలో పడేసి భూభారత చట్టాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ ప్రకారం ధరణి పోర్టల్ ను రద్దుచేసి ఈ సంవత్సరం ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భూభారతి చట్టాన్ని ప్రారంభించారు. ముందుగా రాష్ట్రంలో నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి సదస్సులు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా భూభారతి పోర్టల్ అమలకు శ్రీకారం చుట్టారు. జూన్ 3 నుంచి 20 వరకు అన్ని గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి వచ్చిన దరఖాస్తులన్నీ వెంటనే ఆన్లైన్లో నమోదు చేశారు. కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు వచ్చాయి. వాటి పరిష్కారం పై అధికారులు దృష్టి సారించారు. ఉమ్మడి జిల్లాలో భారతి దరఖాస్తుల పరిశీలన ప్రారంభమైంది. 15 ఆగస్టు నాటికి రైతుల సమస్యల న్నీ పరిష్కరించే దిశగా అధికారులు కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నారు. మండల స్థాయిలో కేటగిరీల వారీగా విభజన చేశారు. తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో ఆగస్టు 15 నాటికి సమస్యలు పరిష్కరించే విధంగా ప్రణాళిక బద్ధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్షకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో 14 మండలాలు, అన్ని గ్రామాలలో భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. 15 రకాల సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఎక్కువగా సర్వే నెంబర్ల మిస్సింగ్, అసైన్డ్ భూములు సమస్య, పెండింగ్ మ్యుటేషన్, ఫౌతి సమస్యల దరఖాస్తులు అధికంగా వచ్చాయి. భూభారతిలో ఆప్షన్స్ సిద్ధం చేసి ఉంచారు. దరఖాస్తుల పరిశీలన పూర్తి కాగానే సమస్యలు పరిష్కారము కానున్నాయి. అయితే సాదా బైనామాలకు సంబంధించి అంశము హైకోర్టులో పెండింగ్లో ఉంది. దీంతో సాదా బైనామాల సమస్యను పక్కకు పెట్టి మిగిలిన సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సాదా బైనమాలలో హైకోర్టు ఉత్తర్వుల ప్రకారము చర్యలు తీసుకుంటామని అధికారులు అంటున్నారు. పెద్దపల్లి జిల్లాలో దరఖాస్తులు వచ్చాయి. ఆగస్టు 15 నాటికి అన్ని గ్రామాలలో అధికారులు పర్యటించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తారు. మిగిలిన దరఖాస్తులను రైతుల వద్ద ఉన్న భూమి డాక్యుమెంట్లను క్షేత్ర పరిశీలన చేసి పరిష్కరించనున్నారు. చిన్న చిన్న సమస్యలను మండల స్థాయిలో తహసిల్దార్ ఆధ్వర్యంలో పరిష్కరించి ఆ తర్వాత ఆన్లైన్లో నమోదు చేస్తారు. ఆర్డీవో స్థాయిలో మ్యుటేషన్ ఫౌతి లను పరిష్కరిస్తారు. అంతకంటే పెద్ద సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ల స్థాయిలో పరిశీలిస్తారు. అక్కడ కూడా పరిష్కారం కాకపోతే హైదరాబాద్ సిసిఎల్ కు పంపుతారు. మండల స్థాయిలో జిల్లా స్థాయిలో రికార్డులను పరిశీలిస్తారు. అందుకు అనుగుణంగా సమస్యలు పరిష్కరిస్తారు. రెవెన్యూ బృందాలు గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కొన్ని సమస్యలను అక్కడే పరిష్కరిస్తారు. సాదా బైనామా లకు సంబంధించి సమస్య పరిష్కారానికి కొంత సమయం పడుతుంది. సంవత్సరాల తరబడి భూ సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్న రైతులకు భూభారతితో తెరపడనుంది. భూభారత సదస్సులు ఈనెల 20న ముగిసినట్లు దరఖాస్తుల పరిశీలన ఈనెల 21న ప్రారంభమైనట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో నెల 20 వరకు 32 జిల్లాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తూ రైతుల కష్టాలు తీర్చడమే ధ్యేయంగా భూభారత్ చట్టాన్ని తెచ్చామని మంత్రి పేర్కొన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారము చూపించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో మూడు విడతలుగా నిర్వహించిన సదస్సుల్లో 8. 58 లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో 561 మండలాల్లో 10,239 రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో స్పష్టం చేశారు. మూడు విడతల్లో 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఆగస్టు 15 నాటికి భూ సమస్యలన్నీ పరిష్కరించాలని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతుల ఇబ్బందులు తొలగనున్నాయి.

# స్కూటిని ఢీకొట్టిన లారీ..ఒకరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు



మిర్యాలగూడ, జూన్ 22 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని కోదాడ-జడ్చర్ల హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటిని వెనుక నుండిలారీ ఢీకొట్టడంతో గంధం అరుణ్(25) అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు రామకృష్ణకుతీవ్ర గాయాలయ్యాయి. వన్‌టౌన్ సిఐ మోతీరామ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం శూన్యంపహాడ్ గ్రామానికి చెందిన గంధం స్మాలన్ వృతిరీత్యా ఉపాధ్యాయుడు గత కొన్నేళ్లుగామిర్యాలగూడ పట్టణంలోనే నివాసముంటున్నాడు. అతని చిన్న కుమారుడు గంధం అరుణ్ ఇటీవల డిగ్రీ పూర్తిచేసి గ్రూఫ్‌కు ప్రిపేర్ అవుతున్నాడు. కాగా మిత్రడైన అటో డ్రైవర్ రామకృష్ణతో కలిసి అదివారం స్కూటిపై కోదాడ-జడ్చర్లహైవేపై హాలియా వైపు వెళ్తుండగా ధాన్యం లోడుతో అదే దిశలో వెళ్తున్న లారీ స్కూటిని వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో స్కూటి నడుపుతున్న అరుణ్ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మరో యువకుడు రామకృష్ణకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ అసుపత్రికి తరలించారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మోతిరామ్ తెలిపారు. కాగా చేతికి

అంది వచ్చిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఉపాధ్యాయ దంపతులతో పాటు బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ దృశ్యం చూపరులను కంటతడి పెట్టించింది.

# బాల్య మధుర స్మృతులు.. పదహారేళ్లకు గుర్తుచేసుకొని



చిట్యాల రూరల్, జూన్ 22 ప్రభాతవార్త

:వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకే చోట చదువుకున్నారు. పదో తరగతి పూర్తి అయ్యాక కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. వీరంతా సుమారు పదహారేళ్ల క్రితం చిట్యాల మండల కేంద్రంలోని లొయోల ఉన్నత పాఠశాలలో 2008 09 విద్యా సంవత్సరంలో కలిసి చదువుకుని విడిపోయిన స్నేహితులు ఆదివారం నార్కట్‌పల్లిలోని వివేరా హోటల్‌లో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. పదహారేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకోవడంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ అలనాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించి ఉన్నతికి కారణమైన గురువులను శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని ఎవరెవరు ఏయే రంగాల్లో స్థిరపడ్డారో, కుటుంబాల యోగ క్షేమాలు పరస్పరం అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత చిరునామాలు ఇచ్చిపుచ్చుకుని, సెల్ఫీలు తీయడంతో పాటు ఆటపాటలతో సందడిగా గడిపారు. భవిష్యత్తులో తరచుగా కలుసుకోవాలని ఒకరికొకరు చేదోడువాదోడుగా ఉందామని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుందర్ రాజు, ఉపాధ్యాయులు రాజు, అశోక్, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోపాల్, చంద్ పాషా తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదోళ్ల సొంతింటి కల సాకారం



చిట్యాల రూరల్, జూన్ 22, ప్రభాతవార్త

:ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ ్మనరసింహ అన్నారు. చిట్యాల మండల పరిధిలోని గ్రామాలకు చెందిన పలువురికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా ఆదివారం నకిరేకల్ లో జరిగిన సమావేశం అనంతరం లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదోడికి సొంతింటిని నిర్మించి ఇచ్చి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష ్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన అనతికాలంలోనే పేదలకు తగిన న్యాయం చేసిందని అన్నారు. ఇవే కాక ఎన్నో ప్రజారంజక పథకాలతో పేదలకు సాయం అయితుందని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా సమైక్య నూతన అధ్యక్షురాలిగా మాధవి



చిట్యాల రూరల్, జూన్ 22, ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా మహిళా సమైక్య ఎన్నికల్లో నూతన అధ్యక్షురాలిగా చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన ఆవుల మాధవిసుందర్ యాదవ్ ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో చిట్యాల మండల సమైక్య అధ్యక్షురాలిగా ఎన్నికైన మాధవి శుక్రవారం నల్లగొండలో జరిగిన ఎన్నికల్లో జిల్లా సమైక్య అధ్యక్షురాలిగా, నకిరేకల్ కు చెందిన మునుగోటి సరిత ప్రధానకార్యదర్శిగా ఎన్నికయ్యారు. దీంతో వారు ఎమ్మెల్యే వేముల వీరేశంను నకిరేకల్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు ఎమ్మెల్యే వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించి మాట్లాడారు. తొలిసారి నకిరేకల్ నియోజకవర్గానికి మహిళా సమైక్య అధ్యక్షురాలిగా నియామకం జరగడం ఎంతో గౌరవకరంగా ఉందని పేర్కొన్నారు. నూతన పదవిలో మరింత నిబద్ధతతో పని చేసి, మహిళా సంఘాలకు సేవ చేయాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షురాలు ఆవుల మాధవి మాట్లాడుతూ ఈ పదవిని నేను నాకు ఇచ్చిన ఒక పెద్ద బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల మహిళా సంఘాలతో సమన్వయం పెంపొందించి, సమైక్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామీణ మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. మహిళల చైతన్యం, శిక్షణ, స్వయం సహాయక బృందాల బలోపేతం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పనిచేస్తానని చెప్పారు. అనంతరం వారు తమ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే వేముల వీరేశంను శాలువాలతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డీఏ డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్ రెడ్డి, ఏపీఎం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పది క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

చిట్యాల రూరల్, జూన్ 22, ప్రభాతవార్త

:ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. చిట్యాల పిఎస్ఐ అమీన్ నసిహ్ తెలిపిన వివరాల ప్రకారం... యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం పచ్చలబోడు తండాకు చెందిన గుగులోతు మనెందర్ అనే వ్యక్తి మండలంలోని చిన్నకాపర్తి, ఆరెగూడెం గ్రామాల్లో స్కూటీపై తిరుగుతూ రేషన్ కార్డుదారుల నుంచి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి, పెద్దపెద్ద బస్తాల్లో నింపి, ఖాళీ స్థలంలో డంప్ చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు చిట్యాల పోలీసు స్టేషన్ సిబ్బందితో కలిసి చిన్నకాపర్తి గ్రామంలోని ఖాళీ స్థలంలో తనిఖీ నిర్వహించి, సుమారు 10 క్వింటాళ్ల రేషన్ బియ్యంతో పాటు ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



' చిట్యాల రూరల్, జూన్ 22, ప్రభాతవార్త :

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన చిరగోని నరసింహ ఇటీవల మృతిచెందగా ఆగ్రామంలోని మృతుడి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ హాజరై నరసింహ చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కాటం సత్తయ్య యాదవ్, పాల సంఘం డైరెక్టర్ మేడబోయిన అంజయ్య, యాదవ సంఘం డైరెక్టర్ చిరగోని మల్లేష్, చిరగోని లింగయ్య, చిరగోని జంగయ్య, చిరగోని యాదయ్య, చిరగోని భిక్షమయ్య, చిరగోని నరసింహ, చిరగోని చంద్రయ్య, చిరగోని నరసింహ, గోలి సురేష్ , గోలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రునాయక్‌ను కలిసిన అరూరి

చిట్యాల రూరల్, జూన్ 22, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఇటీవల నియమితులైన మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్‌ను చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు అరూరి శ్రీశైలం ప్రజాపతి శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీశైలం ప్రజాపతి డిప్యూటీ స్పీకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా యోగా దినోత్సవం

చిట్యాల రూరల్, జూన్ 22, ప్రభాతవార్త :



చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ సహిత అంబిక జగదీశ్వర ఆలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఉప్పరబోయిన స్వామి గ్రామస్తులు, భక్తులతో కలిసి యోగాసనాలు నిర్వహించారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని ఆయన అన్నారు.




# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## కాటారం డీఎస్పీ సూర్యనారాయణ

## ఆదర్శలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

కాటారం, జూన్ 22, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాటారం డీఎస్పీ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు,



ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యోగ సాధకులతో కలిసి యోగా ఆసనాలు, మెడిటేషన్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ..యోగా శరీరానికి ఆరోగ్యాన్ని, మనసుకు ప్రశాంతతను అందిస్తుందన్నారు. ప్రతిరోజూ యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా శారీరక మరియు మానసిక ధైర్యాన్ని పొందవచ్చన్నారు. ప్రతి ఒక్కరు యోగాను తమ దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో ముందుకెళ్లాలని అన్నారు. క్రమశిక్షణతో ఉంటూ ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ యోగా ఆసనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, నాయకులు, యోగ సాధకులు కుమార్, వనిత, రవీందర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా జిల్లెల శంకర్

కాటారం, జూన్ 22, ప్రభాతవార్త



కాటారం మండల ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడి ఎన్నిక ఆదివారం 50 సభ్యుల సమక్షంలో జిల్లెల శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు, ఈ ఎన్నికకు సహకరించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ట్రాలీ ఆటో యూనియన్ సమస్యల కొరకు, యూనిట్ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని శంకర్ చెప్పారు. కార్యక్రమం లో ట్రాలీ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

కొత్తగూడెం, జూన్ 22 - ప్రభాతవార్త:



జూన్23వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# టోల్ గేట్ నుండి గారేపల్లి వరకు బైక్ ర్యాలీ

## కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి

కాటారం, జూన్ 22, ప్రభాతవార్త



కాటారం మండలంలోని బస్వాపూర్ టోల్ గెట్ నుండి గారేపల్లి కూడలి వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నేడు ఉదయం 11 గంటలకుతెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరులు, ఇటీవతెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ..దుద్దిళ్ళ శ్రీనుబాబు కాటారం మండలానికి మొట్టమొదటిసారి విచ్చేయుచున్న సందర్భంగాబస్వాపూర్ టోల్ గేట్(మేడిపల్లి) వద్శ్రీనుబాబుని ఘనంగా రిసీవ్ చేసుకొనిఅక్కడి నుండి గారెపల్లి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కావున కార్యక్రమాన్ని కాటారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని విభాగల నాయకులు, మహిళా సోదరిమనులు, మైనార్టీ సోదరులు, యూత్ నాయకులు అందరు బైకులతో పాల్గొని ఈ కార్యక్రమంని విజవంతం చేయవలసిందిగా ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# గెల్లు శ్రీనివాస్ ను కలిసిన జూపెల్లి దుర్గాప్రసాద్

పాల్వంచ టౌన్, జూన్ 22 - ప్రభాతవార్త:

బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ టూరిజం శాఖ మాజీ చైర్మన్ శ్రీ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్వీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్ అనంతరం బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం బలోపేతం చేయాలని విద్యార్థుల తరపున బలంగా నిలబడాలని రాబోయే రోజుల్లో విద్యార్థుల సమస్యలపై పోరాడే అంశాలపై తీసుకోబోయే కార్యచరణ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు విద్యార్థి నాయకుల సమస్యలు వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేరేవరకు విద్యార్థుల తరపున పోరాడుతూనే ఉంటామని ప్రతి ఒక్క విద్యార్థికి అండగా ఉంటామని తెలియజేశారు.



# “స్ఫూర్తినిచ్చినసండే బ్రిక్స్ ఛాలెంజ్”

## - ఐక్యతతో విజయవంతం

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, జూన్ 22 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రగతి మైదానంలో నిర్వహించిన “సండే బ్రిక్స్ ఛాలెంజ్” విజయవంతంగా సాగింది. యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషంగా నిలిచింది.బ్రిక్స్ ఛాంపియన్ కొరకు పోటా పోటీగా ముందుకొచ్చిన యువ తవారి ఉత్సాహంతో అందరినీ ఛాంపియన్స్‌గా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ గుర్తించారు. ఈ సెషన్ ప్రారంభానికి ముందే పోటీకి అవసరమైన మిషన్లు, మట్టి, ఇసుక, సిమెంట్, నీరు, నీడ, తాగునీటి



ఏర్పాట్లతో సహా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేయబడ్డాయి. పోటీలో పాల్గొనేవారికి అవీ సులభంగా అందేలా ప్లాన్ చేయడమైంది. విద్యాశాఖ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా క్రమబద్ధంగా చేపట్టబడింది. ఫారమ్ నింపడం, సమూహాలుగా విభజించడం మొదలైన ప్రక్రియలు సజావుగా సాగాయి.ఆరుగురు చొప్పున గుంపులు ఏర్పడి, ఏడు మిషన్లపై 168 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. ఒక్కో మిషన్ దగ్గర ఒక దీశిలీ/ఉద్యోగిని ఇన్‌చార్జ్‌గా నియమించి వారిని మార్గనిర్దేశనం చేస్తూ, సాంకేతిక సహకారం అందించారు. వారు తమ జట్లను ప్రోత్సహిస్తూ, మిశ్రమం తయారీ, బ్రిక్స్ రూపొందించడంలో సహకరించారు. ఇది ప్రతి బృందంలోని సభ్యుల్లో టీం వర్క్, ఐక్యత, ఉత్సాహాన్ని పెంచింది. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రతి మిషన్ వద్దకు వెళ్లి స్వయంగా పరిశీలిస్తూ ఎలా చేస్తున్నారు? ఇంకా మెరుగుగా ఎలా చేయాలో” సూచనలు ఇచ్చారు. ప్రాక్టికల్‌గా కూడా పాల్గొని, యువతలో మరింత స్ఫూర్తిని నింపారు. దీనికి బెంగుళూరు నుంచి వచ్చిన సీఎస్ఈబీ నిపుణులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించారు.చివరగా పోటీలో పాల్గొన్న వారందరినీ విజేతలుగా ప్రకటిస్తూ టీ షర్టు, క్యాప్‌లు కలెక్టర్ అందజేశారు. ఇలాంటి వినూత్నమైన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల పాల్గొన్న ప్రతి ఒక్కరు ఆనందాన్ని సంతృప్తిని వ్యక్తం చేశారు.

**- కలెక్టర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులూ వర్క్‌షాప్‌లో నైపుణ్యాలను ఆకళింపు చేసుకున్నారు...**

రెండవ సెషన్‌లో జిల్లాలోని ప్రభుత్వ శాఖల నుండి సుమారు 300 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మెప్మా బృందాలు, ఐకెపి సీసీలు, ఏపీఎంఎస్ సభ్యులు పాల్గొన్నారు. బెంగళూరుకు చెందిన సాంకేతిక నిపుణుడు సుధాకర్ రెడ్డి గారు వివిధ రకాల మట్టికి తగిన నిష్పత్తిలో ఇసుక, సిమెంట్, సున్నం, నీరు కలపడం ఎలా అన్న విషయాన్ని సవివరంగా వివరిస్తూ ప్రత్యేకంగా జిల్లాలో లభించే మట్టులకు ఏ మోతాదులు సరిపోతాయో వివరించారు. వారు ప్రతి సందేహానికి సున్నితంగా, ఆచరణాత్మకంగా సమాధానాలు అందించారు. ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులు ఈ టెక్నిక్‌ను అర్థం చేసుకుని, స్వయంగా మిశ్రమం తయారు చేసి బ్రిక్స్ తయారుచేయడం ద్వారా నైపుణ్యం సాధించారు. వారు కూడా ప్రాక్టికల్ గా బ్రిక్స్ తయారు చేసి వారి సందేహాలను ప్రాక్టికల్ గా తీర్చుకోవడం వలన జిల్లాలోని ప్రతి ప్రాంతంలో అవగాహన కల్పించడంలో ఎంతో ఉపయోగపడుతుంది అని పేర్కొన్నారు. ఈ సెషన్‌లోనూ కలెక్టర్ ప్రతి మిషన్ వద్దకు వెళ్లి ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ ప్రోత్సహించారు. అనంతరం ఈ రెండు సెషన్లు పూర్తిగా విజయవంతంగా పూర్తి కావడంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు, విద్యాశాఖ, దీశిదీతి, మెప్మా బృందాలు, మున్సిపాలిటీ సిబ్బంది, ఉద్యోగులు మరియు స్వయం సహాయక బృందాల ఐక్యత, సమన్వయం వలన ఈ వినూత్న కార్యక్రమం ప్రజలలో నూతన శక్తిని నింపిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన అవగాహనతో పాఠశాలల ప్రహరీ గోడలు, వంటగదులు, మూత్రశాలలు వంటి అవసరాలను తక్కువ ఖర్చుతో, పర్యావరణ హితంగా తీర్చవచ్చని స్పష్టంచేశారు.



# మాదకద్రవ్యాల నివారణపై అవగాహనా కార్యక్రమం.

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూన్ 22 :*

మాదకద్రవ్యాల నివారణ వారోత్సవాలలో భాగంగా, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లగుట్టలో మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై చిల్పూరు మండల ఎస్సై నవీన్ కుమార్ మరియు ట్రేని ఎస్ఐ మహేష్ విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకటేశ్వర్లు తెలిపారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను, సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల గురించి, నాడీ వ్యవస్థపై మాదకద్రవ్యాల ప్రభావం గురించి మరియు సైబర్ క్రైమ్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ ఇట్టి విషయాలను వారి కుటుంబ



సభ్యులకు తెలియజేసి సమాజాన్ని యాంటీ డ్రగ్స్ సమాజంగా మార్చాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామ్ రావు, సౌభాగ్య లక్ష్మి ్ర, నరసింహారావు, ప్రకాష్, లక్ష్మి ్ర, యాకూబ్ పాషా, అలకానంద, శోభారాణి, రమేష్, అరుణాదేవి, దేవ్ సింగ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వరంగల్ 2 డిపోలో ఉత్తమ ఉద్యోగుల అభినందన సముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్

*జూన్ 22, ప్రభాతవార్త,*

హన్మకొండ టౌన్ :శనివారం సాయంత్రం ఆర్టీసీ వరంగల్ 2 డిపోలో ఉత్తమ ఉద్యోగుల అభినందన సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను పాల్గొన్నారు. సందర్భాన్ని పురస్కరించుకొని డి. విజయభాను మాట్లాడుతూ కార్పొరేషన్ ముందుకెళ్లాలంటే విధులకు ఆబ్సెంట్ కాకుండా ఉండాలని, ఎటువంటి యాక్సిడెంట్లు జరగకుండా చూసుకోవాలని, మంచి ఆరోగ్యాన్ని ఫిట్ గా ఉంచుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ జాగ్రత్తగా డ్యూటీ చేసుకొని మన రీజియన్ ను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచాలని అన్నారు. అలాగే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ్ర పథకం చిత్తశుద్ధి అమలు చేయాలని, మహాలక్ష్మి ్ర పథకం ఆర్టిసికి వరమని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడాలని, ప్రతి ఒక్కరూ అవార్డు అందుకునే విధంగా



కృషి చేయాలని అన్నారు. అవార్డులు అందుకున్న వారిలో మొత్తం 14 మంది కండక్టర్లు, 6 గురు హైర్ బస్ డ్రైవర్లు, ఇద్దరు ఆర్టీసీ డ్రైవర్లు, ముగ్గురు జేబీఎం డ్రైవర్లు, ఒకరు శ్రామిక్ , ఒకరు మెకానిక్, లు అవార్డు అందుకున్న వారిలో ఉన్నారు. జేబీఎం డ్రైవర్లను శాలువాలతో సన్మానించగా మిగిలిన అవార్డు అందుకున్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రాలు రీజినల్ మేనేజర్ డి విజయభాను చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వి జోత్స్నా, అసిస్టెంట్ మేనేజర్ భవాని, ఆర్ఎం ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి, జేబీఎం విద్యుత్ బస్సుల మేనేజర్ వేణుమాధవ్ , డి ఎం ఆఫీస్ సూపరిండెంట్ సురేష్, సేఫ్టీ వార్డెన్ ఎస్ బి రావు, డిఐ స్వామి, ఏడీసీలు , కంట్రోలర్లు, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్లు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయండి

*జూన్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లాఅధ్యక్షులు పల్లె రామన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం కు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య సిఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల. రమేష్ లు హాజరై మాట్లాడుతూ...... రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో పని చేస్తూ గ్రామాలలే నమ్ముకొని కరోనా డెంగ్యూ మలేరియా అలాంటి విపత్కర పరిస్థితిలో సేవలు చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న పంచాయతీ సిబ్బంది పట్ల గత పాలకులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డారు. 80 శాతం మంది దళితులు వీరిని బానిసలుగా చూడాలని గత ప్రభుత్వం జీవో నెంబర్ 51 ని తీసుకొచ్చి మల్టీపర్పస్ వర్కర్ విధానం ద్వారా అనేక ఇబ్బందుల పాలు చేస్తున్నదని ఈ విధానం వల్ల రాష్ట్రంలో 200 మంది కార్మికులు చనిపోయిన ప్రభుత్వాలు పట్టించుకోకపోగా ఈ ప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా అనేకసార్లు మంత్రి కి, అధికారులకు విన్నవించినప్పటికీ సమస్యలను పట్టించుకోకపోవడం వల్ల ప్రతినెల వేతనాలు వచ్చే పరిస్థితి లేకుండా చాలా ఇబ్బందుల పడుతూన్న పరిస్థితి ఉందని ముఖ్యమంత్రే స్వయంగా గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల చెల్లింపులు చేస్తానని ప్రభుత్వ ఉద్యోగుల వలె వేతనాలు చెల్లిస్తానని చెప్పినప్పటికీ మార్చి పూర్తయిన కూడా అది అమలుకు నోచుకోలేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పంచాయతీ సిబ్బందికి మెడకు ఉరితాడు




లాగా బిగించబడ్డ ఈ 51 జీవోను తక్షణమే సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలను కల్పించాలని కోరుతూ మంత్రికి అనేకసార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేదని తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ చూపి పరిష్కారం చేయాలని అన్నారు. ఈ నెల 27 న చలో పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య , నాయకులు భాస్కర్ , రాజు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.




# మహాసభను జయప్రదం చేయండి

*జూన్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:అధిక సంఖ్యలో ఆర్టీసీలో పని చేస్తున్న బీసీ బిడ్డల ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఈనెల జూన్ 24 మంగళవారం రోజున మధ్యాహ్నం రెండు గంటలకు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర 8వ మహాసభకు ఆర్టీసీ కార్మికులు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ రీజియన్ అధ్యక్షుడు గొలనకొండ వేణు, కార్యదర్శి మాదారపు సాంబయ్య పిలుపునిచ్చారు. ఆదివారం వారి ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభకు సంభందించిన పోస్టర్లను వరంగల్ 1, 2 డిపో ప్రధాన ద్వారాల వద్ద ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ప్రజా రవాణా ఆర్టీసీ సంస్థలో అధిక సంఖ్యలో పని చేస్తున్న బీసీ బిడ్డలైనటువంటి పురుష, మహిళా ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలు పరిష్కారం కావాలంటే 24 జూన్ మంగళవారం బాగ్ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్ లో జరిగే 8వ, రాష్ట్ర మహాసభకు తండోపతండాలుగా హాజరై ఆర్టీసీ బీసీ సత్తా చాటాలని వారన్నారు. ఆర్టీసీలో బీసీ ఉద్యోగులు అడుగడుగునా అవమానాలకు వివక్షతకు గురవుతున్నారని అన్నారు. ప్రమోషన్లలో బీసీ ఉద్యోగులకు రిజర్వేషన్ ఇవ్వాలని అన్నారు. గతంలో ఉన్న సర్క్యులర్స్ ఏవైతే ఉన్నాయో వాటిని వెంటనే అమలు చేయాలని అన్నారు. డిపో లెవెల్ లో డి ఎం, రీజియన్ లెవెల్ లో డివియం, ఆర్ ఎం, జోన్ లెవెల్ లో ఈడి. హెడ్ ఆఫీస్ లెవెల్ లో ఎండి తో రిప్రజెంటేషన్ చేసే సర్క్యులర్ ను జారీచేయాలని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఆర్టీసీ కళాభవన్ లో నిర్వహించాలని అన్నారు. ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలని, క్రిమిలియర్ ని రద్దు చేయాలని అన్నారు. 2021 పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని, ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని, రిటైర్ అయిన కార్మికులకు 2017 పిఆర్సి బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కొత్త బస్సులను కొనుగోలు చేయాలని, అన్ని కేటగిరీలలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, పెంచిన కిలోమీటర్లు తగ్గించాలని, డ్రైవర్ కండక్టర్లపై పని భారం తగ్గించాలని, కార్మికులపై అధికారులు వేధింపులు మానుకోవాలని, బ్రెడ్ విన్నర్ కోటాలో రిక్రూట్మెంట్ చేసే ఉద్యోగాలను గతంలో మాదిరిగా పర్మినెంట్ ఉద్యోగుల గా గుర్తించే సర్క్యులర్ను జారీ చేయాలని అన్నారు. అలాగే మహాలక్ష్మి ్ర పథకాన్ని స్వాగతిస్తున్నామని, కానీ మహాలక్ష్మి ్ర పథకంలో కండక్టర్ డ్రైవర్లకు ఎదురయ్యాయి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి శ్రీనివాస్, 1 డిపో అధ్యక్షులు దుంపేటి యాదగిరి, డిపో సెక్రటరీ పోతరాజు రమేష్, వరంగల్2 డిపో కిరణ్, శ్రీధర్ తో పాటు ఆర్టీసీ బీసీ ఉద్యోగస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# భద్రకాళీ అమ్మవారికి కోటి రూపాయలతో రథంఆలయ పాలకమండలి తీర్మానం

*జూన్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:తేది: 26062025 గురువారం నుండి 15 రోజుల పాటు జరుపబడే శాకంభరీ నవరాత్ర మహోత్సవముల ఏర్పాట్ల గురించి చర్చించడానికి సమావేశమైన ఆలయ పాలక మండలి (ధర్మకర్తల మండలి) కంచి కామాక్షి , అమ్మవారి రథాన్ని పోలిన రథాన్ని భద్రకాళీ అమ్మవారికి ఒక కోటి రూపాయలతో తయారుచేయించడానికి తీర్మానించింది. అమ్మవారి గుడి చుట్టూ మాడవీధులు నిర్మాణం పూర్తవుతున్నందున ఇకపై అమ్మవారికి జరిపే వాహన సేవలు, రథ సేవ ఇత్యాదులు మాడవీధుల గుండానే జరుపుతారు. ఇప్పటి వరకు ఆలయానికి మాడవీధులు లేనందున ప్రదిక్షి ణ ప్రాకారంలోనే ఈ సేవలు నిర్వహించబడుతున్నాయి. ఇకపై అన్ని సేవలు మాడవీధుల గుండానే జరుపబడతాయి. ఈ దిశలో భాగంగా వాహన సేవలు జరుపడానికి రథోత్సవం జరుపడానికి పెద్ద రథం కంచికామాక్షమ్మ రథాన్ని పోలిన రథం జగము శాస్త్రం ప్రకారం రథం చేయడానికి చర్చించగా దాదాపు కోటి రూపాయలు ఈ రథానికి ఖర్చవుతుందని శ్రీవర్ధితాదారుమయమైన (టేకు చెక్కతో) రథం తయారు చేయించడానికి ధర్మకర్తల మండలి సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. , మధ్యాహ్నం, రాత్రి మహాపూజానంతరం ఉచిత ప్రసాద వితరణ జరుపడానికి ధర్మకర్తల మండలి తీర్మానించింది. అమ్మవారి ప్రసాద వితరణ కోసం ఒక శాశ్వత నిధిని బ్యాంకులో ఏర్పాటు చేయడానికి ఉదారముగా విరాళములు అందించవలసినదిగా ధర్మకర్తల మండలి భక్తులను కోరింది. అట్లాగే దివి: 26062025 నుండి 10072025 వరకు శాకంభరీ నవరాత్ర మహోత్సవములు అత్యంత వైభవోపేతంగా నిర్వహించుటకు ఏర్పాట్ల గూర్చి చర్చించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం (ఛైర్మన్) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోతుకూరి మయూరిరామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగు అంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు మరియు ఎక్స్ ఆఫీషియో మెంబర్గా పార్నంది నర్సింహమూర్తి, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి అమ్మవారి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. శేషు భారతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పరమార్శ.

*శాయంపేట, జూన్ 22, (ప్రభాతవార్త)*

శాయంపేట మండలం మైలారం మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్ సోదరుడు ఆర్మీ జవాన్ ప్రవీణ్ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటారమణారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కొప్పుల గ్రామానికి చెందిన సామల రమేష్ బాబు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తో పాటు గంగుల మనోహర్ రెడ్డి, గడిపే విజయ విజయ్ కుమార్, తిరుపతి రెడ్డి, మారపల్లి నందం, అరికిల్ల దేవయ్య, శ్రీనివాస్ రెడ్డి, వంగాల నారాయణరెడ్డి, వెంకటేష్, గంట శ్యాంసుందర్ రెడ్డి, రాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ములుగు వార్త

# ముఖం చాటేసిన ఋతుపవనాలు

**15 రోజులుగా కానరాని వానలు**

**ఆందోళనలో ములుగు రైతులు**

**పంటలను కాపాడుకునేందుకు**

**రైతుల అవస్థలు**

**వ్యవసాయ అధికారుల**

**సూచనలను పెడచెవిన**

**పెట్టిన రైతాంగం**

*ములుగు, జూన్ 22, ప్రభాతవార్త :*

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు కావస్తున్నప్పటికీ వర్షాలు కురవడం లేదు. ముందస్తుగా నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ, వర్షాలు కురవడంలో ఆలస్యం అవుతుంది. వానకాలం సీజన్ ప్రారంభంలో కురిసిన కొద్దిపాటి వర్షాలకు రైతులు తొందరపడి విత్తనాలను విత్తుకున్నారు.



దుక్కులు పోతం చేసుకుని ఖరీఫ్ కు సన్నద్ధమైన రైతులు ముందుగానే పత్తి, మొక్కజొన్న విత్తనాలను నాటారు. గత 15 రోజులుగా వర్షాలు కురకపోవడంతో ములుగు జిల్లాలో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. పత్తి, మొక్కజొన్న పంటలను కాపాడుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ముందస్తుగా విత్తనాలు విత్తవద్దని వ్యవసాయ అధికారులు సూచించినప్పటికీ రైతులు వాటిని పెడ చెవిన పెట్టడంతో ఇలాంటి పరిస్థితి వచ్చిందని తెలుస్తుంది. మొదట్లో కురిసిన వర్షాలకు దుక్కులు పోతం చేసుకుని పత్తి, మొక్కజొన్న విత్తనాలు వేసిన రైతులకు మొలకెత్తిన మొక్కలను కాపాడుకునేందుకు అవస్థలు పడుతున్నారు. వర్షాలు కురవకపోవడంతో ఎండలకు మొక్కలు ఎండిపోతున్నాయి. కొన్నిచోట్ల విత్తనాలు మొలకెత్తకపోవడం మొలకెత్తినవి సైతం నీరు లేక ఎండిపోతుండడంతో వాటిని కాపాడుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకుతున్నారు. కొన్నిచోట్ల విత్తిన పత్తి విత్తనాలు మొక్కజొన్న విత్తనాలు కొన్ని మొలకెత్తగా పోవడంతో తిరిగి విత్తనాలు మరోసారి వేస్తున్నారు. ప్రస్తుతం రైతులు మొలకెత్తిన విత్తనాల స్థానంలో తిరిగి విత్తనాలు విత్తుతున్నారు. వరుణుడు కరుణిస్తే తప్ప పంటలు దక్కే పరిస్థితి లేకపోవడంతో రైతులు వర్షాలు పడాలంటూ వనభోజనాలకు తరలి వెళ్తున్నారు. వర్షాలు కురవాలంటూ తమ పంటలను కాపాడాలని కోటొక్క దేవుళ్లను వేడుకుంటున్నారు.

## రాజేష్ తల్లి లక్ష్మి కి ఘన నివాళి

**సంతాప సభలో సిపిఎం**

**రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి**

*గోవిందరావుపేట ప్రభాతవార్త*

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ )జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్ తల్లి లక్ష్మి మ్మ మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి సాంబశివ అన్నారు. ఆదివారం గొంది లక్ష్మి మ్మ సంతాప సభ కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది .ఈ సభకు ముఖ్యఅతిథిగా కృష్ణారెడ్డి సాంబశివలు హాజరై మాట్లాడుతూ, సమాజ మార్పు కోసం రాజేష్ లాంటి ఒక యువకిశోరాన్ని కమ్యూనిస్టు పార్టీకి అందించిన గొప్ప మాతృమూర్తి గొంది లక్ష్మి మ్మ అని అన్నారు. ఆమె మరణం బాధాకరమని ఆ కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. రాజేష్ చిన్న వయసులోనే తల్లి ప్రోత్సాహంతో విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొని అంచలంచెలుగా ఎదిగాడని అన్నారు. ఎలాంటి దురలవాట్లు లేకుండా ఉక్కు క్రమశిక్షణ నీతి నిజాయితీ చిన్నతనం నుండి అలవర్చుకున్నారని పేర్కొన్నారు. సమాజంలో ఎంతో మంది యువకులు ఉంటారని కానీ ఇలాంటి యువకిశోరాన్ని అందించిన తల్లి లక్ష్మి మ్మ మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కాట్రగడ్డ సతీష్ కుమార్ మాట్లాడుతూ, భవిష్యత్తులో యువత రాజేష్ అడుగుజాడల్లో కొనసాగాలని భవిష్యత్ తరాలకు దిక్సూచిగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి ఆదివాసీ సేన రాష్ట్ర కార్యదర్శి ముడి సాయి బబా, మాజీ సర్పంచ్లు పాయం నారాయణ, జిమ్మ వరలక్ష్మి మ్మ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతి,పొదిల చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆగిరెడ్డి, మండల కమిటీ నాయకులు అంబాల మురళి, క్యాతం సూర్యనారాయణ, గుండు రామస్వామి,గుండు లెనిన్, కాప కోటేశ్వరరావు, సప్పిడి ఆదిరెడ్డి శాఖ కార్యదర్శి జిట్టబోయిన రమేష్ ,రాజేశ్వరి, సువర్ణ, సులోచన, పల్లపు రాజు, మన్సోజు బ్రహ్మాచారి, చిన్నపల్లి అశోక్, పాయం శారద, యానాల ధర్మారెడ్డి, మచ్చ సువర్ణ, గరుగు అయిలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## గొత్తికోయ కుటుంబాలకు వస్త్రాల పంపిణీ

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలంలో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై చల్లా రాజు జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని నందిపాడు గొత్తికోయ కుటుంబాలను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై చల్లా రాజు కుటుంబసమేతంగా వారికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గొత్తికోయ కుటుంబాల పిల్లలతో మమేకమయ్యారు. పిల్లలతో కలిసి కాసేపు ముచ్చటించారు. వారితో ఆత్మీయతతో కలిసి కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచారు. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి నూతన వస్త్రాలను బహుకరించారు.

## చినుకమ్మా..నేల రావమ్మా..

**వర్షాల కోసం కప్పతల్లి ఆడిన పిల్లలు**

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



జూన్ మూడవ వారంలో కూడా వర్షాలు కురవడం లేదు. వర్షాల కోసం అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. తొలకరి పలకరించినా.. తరువాత వర్షాలు ముఖం చాటేశాయి. దుక్కులు దున్నీ సిద్ధంగా ఉన్నారు రైతులు.. కానీ వర్షం చుక్క లేదు. దీంతో వర్షాల కోసం మండలంలోని ఇంచెంచెర్వుపల్లి గ్రామంలోని పెద్దలు, పిల్లలు అందరూ కలిసి ఆదివారం కప్పతల్లి ఆట ఆడారు. గ్రామంలోని పిల్లలంతా కలిసి రోకలికి కప్పను కట్టి, పిల్లలు నడుముకు, కాలికి గజ్జెలు కట్టుకొని, కప్పను కట్టిన రోకలిని భుజాన మోసుకుంటూ నృత్యాలు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ కప్పతల్లికి స్నానం చేయించారు. చిన్నారులు కప్పతల్లితో ఇంటి ముందుకు రాగానే మహిళలు రోకలి కట్టిన కప్పపై నీళ్ల పోసి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వానలు బాగా కురువాలని, పాడిపంటలు పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పిల్లలు, పెద్దలు కలిసి అన్నవాయితీగా వస్తున్న సాంప్రదాయాన్ని పాటిస్తూ కప్పతల్లి ఆట ఆడినట్లు గ్రామస్తులు తెలిపారు.

## ప్రమాదాలకు కేంద్రంగా మారిన అబ్బాపురం క్రాస్ రోడ్

**రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి,**

**ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలి**

*ములుగు, జూన్ 22, ప్రభాతవార్త :*



ములుగు మండలం జాకారం నుండి అబ్బపురం పోయే జాతీయ రహదారి క్రాస్ రోడ్ వద్ద నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. 163 జాతీయ రహదారి నుండి వయా అబ్బాపురం నిజాంపల్లి, గోరికొత్తపల్లి, జగ్గయ్యపేట ద్వారా రేగొండ కు వెళ్లే ప్రధాన రహదారి ఉంటుంది. నిత్యం ఈ ప్రాంతం నుండి ములుగు, ఏటూర్ నాగారం, వెంకటాపూర్, గోవిందరావుపేట, మల్లంపల్లి తదితర గ్రామాలకు ప్రజలు వివిధ పనుల మీద వెళుతుంటారు. అయితే వివిధ రకాల వాహనాలపై వెళ్లే వారు జాతీయ రహదారిపైకి చేరుకోవడంతో ఆ రహదారిపై నుండి వేగంగా వచ్చే వాహనాలు నియంత్రణ కొరవడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు సైతం ఉన్నాయి. జాతీయ రహదారి జాకారం క్రాస్ వద్ద వేగాన్ని అదుపు చేసే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*

తెలంగాణ కోసం తెలంగాణ రావాలని ఎన్నో పోరాటాలు చేసిన కార్యకర్తలను ప్రభుత్వం వారిని గుర్తించి వారికి ఇస్తామన్న హామీలను వెంటనే నెరవేర్చాలని,తెలంగాణ ఉద్యమకారుల మహిళా విభాగం రాష్ట్ర కో కన్వీనర్ రెడ్డి సంధ్యారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సంధ్యారెడ్డి మాట్లాడుతూ, 2014 ముందు తెలంగాణ కోసం గోవిందరావుపేట మండలం వ్యాప్తంగా ఎంతో మంది కార్యకర్తలు తెలంగాణ కోసం ఉద్యమించారని, ఎంతోమంది ఉద్యమకారుల రక్తం ఏరులై పారితేనే తెలంగాణ వచ్చిందని అలాంటి ఉద్యమకారులను అలాంటి కార్యకర్తలను ప్రభుత్వం గుర్తించడం లేదని, ఎలక్షన్ల ముందు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి తగు న్యాయం చేస్తారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా ఇప్పటివరకు ఉద్యమకారులను పట్టించుకోకపోవడం విస్మయానికి గురి చేస్తుందని ఆమె అన్నారు. ప్రభుత్వం ఇస్తానన్న హామీలు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్లు, గుర్తింపు కార్డు, బస్సు పాస్, హెల్త్ కార్డులు వీటిని వెంటనే ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి అమలు చేయాలని ఇస్తానన్న హామీలను వర్తింపజేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారులు కొండి రమేష్,తుక్కాని సుగుణ, యాస పూలమ్మ,నిమ్మల సుహాసిని, తుక్కాని సుజాత, మల్లమ్మ, గీత, సుజాత, సరోజన,సరిత, భాగ్యలక్ష్మి మ్మ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రి సీతక్కను విమర్శిస్తే ఖబర్దార్

**నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి**

**బహిరంగ చర్చకు సిద్ధమా ?**

**బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్**



*ములుగు, జూన్ 22, ప్రభాతవార్త :*
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రి సీతక్కను విమర్శిస్తే కౌశిక్ రెడ్డి ఖబర్దార్ అని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఖబడ్దార్ కౌశిక్ రెడ్డి అని,నీలాగా మందు డబ్బాలు పట్టుకుని వచ్చి మీడియా ముందు కూర్చొని నన్ను గెలిపించకపోతే నేను నా కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకుంటాను అని బెదిరించి గెలిచిన నీకే అంత ఉంటే, ప్రజల మధ్య నుంచి వచ్చి, ప్రజాక్షేత్రంలో గెలిచిన వారిపై అనుచితవ్యాఖ్యలను చేయటం సరైనది కాదని,నీ బుద్ధి మార్చుకో కౌశిక్ రెడ్డికన్న తల్లిలాంటి పార్టీని కడుపు మీద తన్నిన నీవా ముఖ్యమంత్రి, మంత్రినీ విమర్శించేది, మీ టిఆర్ఎస్ లో ఉన్నటువంటి కుళ్ళు రాజకీయాలు,మా కాంగ్రెస్ పార్టీలో ఉండవనీ కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఉచిత బస్సు ప్రయాణం,500 కి గ్యాస్,200 యూనిట్లు కరెంట్ ఫ్రీ,రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఇండ్లు, దళితులకు అగ్రస్థానం కల్పించింది. ఇలాంటి ఎన్నో పథకాలు అమలులో ఉండగా మా నాయకులను,మా ప్రభుత్వాన్ని వినర్శిస్తావా!కాబట్టి, నోరు అదుపులో పెట్టుకుని ఉండు కౌశిక్ రెడ్డి.లేకపోతె,పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షులుచాంద్.పాషా, అధ్యక్షులుపొడాల.ఓం ప్రకాష్,మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులుకంబాల.రవి,జిల్లా కార్యదర్శి య్యాస.రవికుమార్,ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్నల్లెల.భరత్ కుమార్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులుషకీల్,ఎస్ఎస్సి జిల్లా ఉపాధ్యక్షులుబోడ.రఘు,జిల్లా బీసీ సెల్ కోశాధికారిఒడ, రఘు,జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిఓరుగంటి.అనిల్,కాంగ్రెస్ పార్టీ నాయకులుజాఫర్. సారన్న, బొంతల.వేణు,అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

# దళారుల చేతిలో ఇందిరమ్మ ఇండ్లు

**మంత్రి సీతక్క ఇలాకాలో వసూళ్ల దందా**

**గంపోనిపల్లెకు ఇచ్చిన హామీని మరిచిన సీతక్క**

**నిరుపేదలకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం**

**బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూక్య జవహర్ లాల్**



*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):..*
నిరుపేదలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు పక్కదారి పడుతున్నాయని, దళారుల చేతికి ఇందిరమ్మ ఇండ్లను అప్పజెప్పి వసూళ్లకు పాల్పడుతూ నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భూక్య జవహర్ లాల్ ఆరోపించారు. ఆదివారం నల్లగుంట గ్రామపంచాయతీ పరిధి గంపోనిపల్లెలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను తెలుసుకున్న అనంతరం మాట్లాడారు.. మోసపూరితమైన మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దళారుల రాజ్యంలా మారిందని, నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్ల కోసం ఆశగా ఎదురు చూశారని, పూర్తిగా కాంగ్రెస్ పార్టీ అనుకూలంగా ఉన్నవారికి, అనుచరులకే ఇండ్లు ఇప్పించారని ఆరోపించారు. గ్రామసభల్లో ఇండ్లు మంజూరు అయ్యాయని ప్రకటించినప్పుడు ఆనందించిన నిరుపేదలకు అన్యాయం చేశారని, అధికారులు విచారణకు వెళ్లినప్పుడు కాంగ్రెస్ నేతలను వెంట పెట్టుకొని వెళ్తున్నారని, ఇల్లు మంజూరు కావాలంటే ఒక్కొక్కరి నుంచి రూ.50 వేలు వసూలు చేస్తున్నట్లు చాలా చోట్ల ప్రజలు బాహాటంగా చెబుతున్నారని అన్నారు. మంత్రి సీతక్క ఇలాకాలో దళారులు వసూళ్ల దందాకు పాల్పడుతూ రాజ్యమేలుతున్నారని, గతంలో గంపోనిపల్లి కి వరదలు వచ్చినప్పుడు ఇక్కడున్న నిరుపేదలందరికీ ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చిన సీతక్క మంత్రి కాగానే హామీని మర్చిపోయారని, ఈ గ్రామానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు కాకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. గెలిచేందుకు ఎన్నో మాటలు చెప్పిన సీతక్క మరోసారి గ్రామానికి వస్తే ప్రజల కష్టాలు, దళారుల అక్రమాలు తెలుస్తాయని అన్నారు. ఎలాంటి నిబంధనలు లేకుండా ఇంటి నిర్మాణం చేపడతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి వైశాల్యం 600 చదరపు అడుగుల్లోపు ఉండాలని, మరిన్ని కొర్రీలు పెడుతూ అధికారులను కాంగ్రెస్ నేతల చెప్పు చేతుల్లో పనిచేసేలా చేస్తున్న తీరు సరికాదన్నారు. ప్రభుత్వం పెట్టిన నిబంధనలకు ఇంటి నిర్మాణాలు జరగడం కష్టమేనని, స్థానిక ఎన్నికల కోసమే జిమ్మిక్కులు చేస్తున్నారని అన్నారు. దళారుల వసూళ్ల దందాను అరికట్టేలా బిజెపి తరపున నిరుపేదలకు అండగా ఉంటామని, గ్రామ సభలు ప్రకటించిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చేవరకు పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కృష్ణ, శ్రీధర్, శరత్, రూప్ సింగ్, అన్వేష్ ,రాజు, కిరణ్, రాజయ్య, సతీష్ తదితరులు ఉన్నారు.

# యువతలో స్వయం ఉపాధిని పెంచాలి

**- డి. ఎస్. పి అబ్దుల్ రెహమాన్**

**జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్.**



*చుంచుపల్లి, జూన్ 22 - ప్రభాతవార్త:*
యువతలో స్వయం ఉపాధిని పెంచే దిశగా నిరంతరం ప్రోత్సహించాలని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆశ్రిన్ బోటిక్ మగ్గం వర్క్స్ ను ఆదివారం నాడు ప్రారంభించారు. అతిథులుగా విచ్చేసిన డి. ఎస్. పి రెహమాన్, జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ మగ్గం వర్క్స్ ను ప్రారంభించి మాట్లాడారు. నిరంతరం యువతలో ఉపాధి అవకాశాలు పెంచేందుకు అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వాలు ప్రోత్సహించాలని అన్నారు. వ్యాపారం దినదిన ప్రవర్ధమానమై నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు ఆసియా, శ్రీహరి లను అభినందించారు కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని లెనినా, జర్నలిస్టు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏర్పుల సుధాకర్ మాజీ ఎంపీటీసీ పూణెం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు యాకూబ్ పాష, షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

# దామెరవాయిలో ప్రజలకు మెరు గైన మెగా విద్యం

**పీ హెచ్ సి డాక్టర్ రంజిత్ కుమార్ ఆద్వర్యంలో**

**మాజిసర్పంచు నూశెట్టిసరిత రమేష్ అధ్యక్షతన శిబిరం**

*తాడ్వాయి ప్రభాతవార్త జూన్ 22*



మండలకేంద్రానికి ఓ మారుమూలన ఉన్నటువంటి దామెరవాయిలో నిరుపేదలు నివశిస్తున్నారు వైద్యంచేయించుకునె ఆర్థిక స్థోమత లేక వ్యాదులు ప్రబలితె సమీపంలోని కాటాపురం ఆరోగ్యకేంద్రానికి తరలివస్తారు ఈగ్రామంలో ఒకసారి మేగావైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయించాలని నిశ్చయించారు. వైద్యులు రంజిత్ కుమార్ ఆద్వర్యంలో మెగాశిరం నిర్వహించారు. హైద్రాబాద్ ఉస్మానియ, వరంగల్ ఎం జి ఎం నుంచి సినియర్లు, జూనియర్లు వైద్యబృందం తరలివచ్చారు. గ్రామపంచాయితీ ఆవరణలో ఈశిబిరం జరిగింది. మాజి సర్పంచు నూశెట్టిసరిత రమేష్ ఆద్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈశిబిరంలో ఎనిమిది విబాగాలను ఏర్పాటుచేశారు. పిల్లలు, వృద్దులు, యువకులు, మహిళలు, దీర్ఘకాలిక వ్యాదులకోసం, విబాగాలలో వైద్యబృందం పనిచేశారు. గ్రామస్తుల నుంచి అపూర్వస్పందన వచ్చింది. శిబిరం జరిగినంత సమయంలో ఇంటింటికి పిల్లాపాపలు, అంతాకదిలి శిబిరానికి వచ్చివైద్యపరీక్షలు చేయించుకున్నారు. ప్రతీకేటగిరిలో క్యూలైనులో నిలబడి ఓపికతో పరీక్షలు చేయించుకుని మందులు తీసుకోవడం జరిగింది. ప్రశాంతంగా శిబిరం జరగడంతో వైద్యులంతా ఆశ్చర్యపోయారు. ..ప్రజలకు వైద్యులసూచ!!!!!!!!!!దామెరవాయి లోనిర్వహించిన వైద్యశిబిరానికి తరలివచ్చిన ప్రజలకు వైద్యులు పలువి షయాలు సూచించారు .గ్రామంలో దీర్ఘకాలిక వ్యాదులు, ఉప్పు ఎక్కువ వాడకంతో బి పి ఉందన్నారు. అదేవిదంగా థైరాయిడ్ ఉందిసరైనవైద్యం



చేయంచుకోవాలని సూచింటకరు. సరైనటైంకి ఆహరం తీసుకుంటె ఏజబ్బులు రావని తెలిపారు శుబ్రమైన నీటిని తాగినట్లయితె బాగుంటుంది. జాగ్రత్తలు పాటించాలని నిర్లక్షంచేస్తె ఆతర్వాత వైద్యులు కాదుకథా దేవుడుకూడా కాపాడలేదన్నారు. సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో అంతానిరుపేదలే ఉన్నందున ఆవిషయాన్ని గ్రహించి డాక్టర్ రంజిత్ కుమార్ వైద్యపరీక్షలకు మెగాశిబిరం నిర్వహించుటకు కృషిచేయడం హర్షించతగిన విషయమన్నారు. ..వైద్యబృందం రావడం ఎంతో సంతొషం ,!!!!!!!!!!మండలంలోని దామెరవాయికి పెద్ద ఎత్తున వైద్యబృందం రావడం ఎంతొసంతొషంగా ఉందని మాజిసర్పంచు,, గ్రామపెద్దలు హర్షంవ్యక్తంచేశారు. ఈసారివర్షాకాలం రాకముందె వైద్యశిబిరం నిర్వహించడం మెరుగైన వైద్యం, సూచనలు చేయడం ఎంతొబాగుందన్నారు. ఈకార్యక్రమంలో విద్యులు హైద్రాబాద్, ఉస్మానియ, వరంగల్ ఎం జి ఎం టి జి ఎం సి నెంబర్ నరేష్ కుమార్,,టి ఎస్ ఆర్ డి ఎ ప్రసిడెంట్ శ్రీనాథ్,,,టి ఎ ఎం సి నెంబర్ రాజీవ్,,టి జె వి డి ఎ ప్రసిడెంట్ నెట్విన్,,డాక్టర్ ప్రవీన్,,డాక్టర్ వెంకటేష్,,డాక్టర్ అశ్వని నవదీప్,,లోకేష్ కుమార్, డాక్టర్ హర్షవర్ధన్, కాగా కాటాపురం ఆరోగ్యకేంద్రం సిబ్బంది సమ్మయ్య, ముత్తయ్య, చంద్రకళ, ఆశాలు జయసుద, సావిత్రి గ్రామపెద్దలు మోరెబిక్షపతి, మోరెనర్శింహులు, రతన్, కారోబార్, నాగరాజ్ పీల్డ్ అస్టెంట్, మాజిసర్పంచు దన్నూరికొంరయ్య, పెద్దసంఖాయలో మహిళలు లొడారికృష్ణ,,,ఇటుకారికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



**ఖానాపురం, జూన్ 22, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే రైతు భరోసా ఎకరాకు పదిహేనువేలు అని చెప్పి రైతన్నలను మోసం చేసిందని ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మివెంకటనర్సయ్య అన్నారు. ఆదివారం బుదరావుపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ మేనిఫెస్టోలో లేకున్నా రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబందువేసి అక్కున ఆదుకున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం పంటకు పంటకు మధ్యలో రెండు పంటలకు సకాలంలో పెట్టుబడి సాయం ఎకరాకు రూ. 5000 అందించి రైతు ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి పొందడానికి రైతు భరోసా ఎకరాకు రూ.15000 ఇస్తానని హామి ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్లమెంట్ ఎన్నికలకు ముందు అరకొరగా ఎకరాకు రూ.5000 ఇచ్చిన చేతులు దులుపుకుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఖరీఫ్, రబీ కాలానికి రైతు భరోసా ఎగ్గొట్టి రూ.7500 నుండి రూ.6000కుదించిందని అన్నారు. మళ్లీ స్థానిక సంస్థలు రాగానే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల స్టట్ స్టార్ట్ చేసిందని ఎన్నికల దురుద్దేశంతోనే రైతు భరోసా వేస్తున్నారని రైతులు, ప్రజలు గమనించాలని కోరారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే రైవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతుకు ఎకరాకు ఇప్పటి వరకు బాకీపడ్డ 19వేల రూపాయలు భాజప్తగా చెల్లించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పంట పంటకు నాట్ల నాట్లకు మధ్య రైతుబందు వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లకు ఓట్లకు మధ్య రైతు భరోసా చేయడం వాళ్లకే చెందుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలలో ఏ ఒక్కటి అమలు చేయక పోవడంతో చేసిన వాటిని అసంతృప్తిగా చేస్తుందని అన్నారు. అధికార పార్టీ నాయకులను గ్రామాల్లో ప్రజలు రైతులు తిరగనిచ్చే పరిస్థితులు లేకనే ఎన్నికల్లో పోవడం కోసం గత్యంతరం లేకనే రైతుబందు డ్రామా, రాజీవ్ యువవికాసం డ్రామా, ఇందిరమ్మ ఇండ్ల గ్రామాలు, ముందు వేసుకుని ఆడుతున్నారని అన్నారు. రుణమాఫీ అని చెప్పి నేటికి మండలంలో కనీసం 40 శాతం పూర్తి చేయలేని చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. పంట రుణాలు ఎత్తుకున్న రైతులకు రెండు లక్షల పైడ డబ్బులు ఎత్తుకున్న వారితో తిరిగి డబ్బులు కట్టించుకొని రైతుల ముఖం చాటేశారని అన్నారు. గ్రామాల్లో తిరిగే అధికార పార్టీ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు ఏం అయ్యాయని బేషరతుగా నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్లు ఆబోతు అశోక్, భూషబోయిన రాజు, క్లస్టర్ ఇంచార్జిలు మౌలానా, గుగులోతు బాలునాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు యాకుబ్‌పాషా, పార్టీ నాయకులు పసునూరి నర్సయ్య, భూక్య వెంకన్న, జైపాల్‌రెడ్డి, ల్యాదినేని ఎల్లయ్య, పసునూరి వెంకటేశ్వర్లు, సుదగాని మురళి, కర్రి కృష్ణారెడ్డి, షేక్ జానీ షరీఫ్, చెడుపాక యాకయ్య, పోతురాజు కరుణాకర్, పసునూరి రాములు, ఇమామ్‌సాబ్, ఎస్‌కె ఆపిఫ్, కుందనపెల్లి ప్రసాద్, తాల్లపెల్లి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్దిని ఓర్వలేని ఆర్ ఎస్ కు పుట్టగతులు ఉండవు,,!!

**ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పై**
**అసత్య ఆరోపణలు**
**సీతక్కని విమర్శించే అర్హత**
**నాగ జ్యోతి కి లేదు**
**బి ఆర్ ఎస్ పగటి**
**కళలు ప్రజలునమ్మరు**
**బి,ఆర్ ఎస్ పార్టీ పదేండ్ల**
**అధికారంలో ఏం**
**చేశారో చెప్పాలి**
**ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ**
**పథకాలను చూసి ఓర్చుకోలేకనె**
**గత ప్రభుత్వంలో బెడ్రూమ్ ఇండ్లు**
**అనర్హులకు ఇచ్చిన ఘనత మీదె**
**బిఆర్ఎస్ పార్టీ నాయకులు**
**చేస్తున్న అసత్య ఆరోపణలు**
**ప్రజలెవ్వరు నమ్మవద్దు**



**తాడ్వాయి ప్రభాతవార్త జూన్22**

ఈరోజున తాడ్వాయి మండలం , కాటాపురం గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్ గారు హాజరై మాట్లాడుతూ నిన్న బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జి బడే నాగ జ్యోతి ఇందిరమ్మ ఇండ్ల విషయం లో అవినీతి , అనర్హులకు మంజూరు అయ్యాయని అసత్య ఆరోపణలు చేస్తూ చిల్లర రాజకీయాలు చేస్తూ పూట గడుపుకుంటున్నారు అనీ అన్నారు. రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారు గడిచిన 16 నెలలోనే కాటాపూర్ గ్రామానికి 30 ఇళ్ళను నిరుపేదలకు మంజూరు చేయడం జరిగిందని , ప్రాజప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్చుకోలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారు. 10 సంవత్సరాలలో ఇళ్ల ఇవ్వలేని బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుని చూసి ఓర్చుకోలేక బురద జల్లుతున్నారు అనీ అన్నారు. గ్రామ పంచాయితీల వారిగా నిరుపేదలకు అధికారుల పర్యవేక్షణలో మంజూరు చేయడం జరిగింది. అన్ని గ్రామ పంచాయితీలకు సముచిత స్థానం ఇచ్చారు అని అన్నారు. కాటాపూర్ గ్రామంలో 108 మంది కుటుంబాలకు ఇండ్ల స్థలాలు బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వాళ్ళకు నచ్చిన వారిని అనర్హులను ఎంపిక చేశారు. ప్రస్తుతం వాటిని రద్దు చేసి నూతనంగా గ్రామసభలో తీర్మానం చేసి ఆమోదం చెద్దాము అనీ అన్నారు. సీతక్క నాయకత్వంలో గ్రామీణ బడుగు బలహీన వర్గాలకు , ఆదివాసి, గిరిజన ప్రాంతాలకు ప్రాదాన్యతనిస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిరంతర ప్రక్రియ . పేద వాడికి ఇళ్ల వచ్చేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం కృతి నిశ్చి యంతో ఉన్నది అనిఅన్నారు. బడే నాగజ్యోతి ములుగు జిల్లా కు ఎన్ని డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.భీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలను ప్రజలు నమ్మవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం పెదోళ్ళకు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ , గ్రామ కమిటీ అధ్యక్షులు పాలకుర్తి మధు , సీనియర్ నాయకులు పులి చిన్న నర్సయ్య, పల్నాటి సత్యం, లంజపల్లి నర్సయ్య , మర్రి లక్ష్మయ్య , మద్దూరి రాములు, పులి రవి, సజ్జు, మద్దురి రాజు , యువజన కాంగ్రెస్ నాయకులు శనిగరపు చిరంజీవి , గుండారపు సంతోష్ , పుల్లురి చిరంజీవి, సత్యం , మజ్జు , ఆదినారాయణ, శరత్, పుల్లూరి నాగార్జున్ , నాగరాజు , పల్నాటి నరేష్, రాజు తదితర నాయకులు కార్తకర్తలు పాల్గొన్నారు.

# క్షుద్రపూజలు కలకలం

## కుంకుమ, పసుపు, రక్తంతో పూజలు

## ఆందోళనలో గ్రామస్తులు

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**



మండల కేంద్రంలో క్షుద్రపూజలు కలకలం రేపుతున్నాయి. వెంకటాపూర్ గ్రామ శివారు మందగడ్డ అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం క్షుద్ర పూజలు చేసినట్లు తెలుస్తోంది. ఘటనా స్థలంలో కుంకుమ, ఆకులు, పసుపు, రక్తపు మరకలు, దుస్తులు, నిమ్మకాయలు వదిలి పెట్టిన ఆనవాళ్లు తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. నాలుగు కాళ్ల జంతువును బలి ఇచ్చినట్టు ఆనవాళ్లు కనపడుతుందని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం వరకు ఆనవాళ్లు అలాగే ఉన్నాయి. ఈ పూజలను చూసిన స్థానికులు ఆందోళన చెందారు. ఆ ప్రాంతంలో తరచూ ఇలాంటి క్షుద్రపూజలు జరుగుతుందని స్థానికులు తెలిపారు. పూజలు చేసినట్టు స్పష్టంగా కనిపిస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇలా క్షుద్ర పూజలు చేయడంపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఇలాంటి క్షుద్ర పూజలు గ్రామానికి అరిష్టం చేయడానికే ఎవరైనా ఇలా చేస్తున్నారా.? అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులు. క్షుద్ర పూజలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కౌశల్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

**మంగపేట జూన్22, ప్రభాతవార్త**

మందుడబ్బాలు పట్టుకుని వచ్చి మీడియా ముందు కూర్చొని నన్ను గెలిపించి అసెంబ్లీ కీ పంపుతరో లేదా స్మశానం కీ పంపుతరో అని బెదిరించి గెలిచిన కౌశిక్ రెడ్డి ఇప్పుడు అహంకారం తో మాట్లాడుతున్నారు.మీరు ఓటు వేయకపోతే చచ్చిపోతా అనే విధంగా గుండె బరువు అవుతుంది అని హుజురాబాద్ ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి గెలిచిన బ్లాకియిలర్ అని వారు అన్నారు.ఈ ముఖ్యమంత్రి పైన, మంత్రి సీతక్క పై తక్షణమే వెనక్కి తీసుకోవాలి కౌశిక్ రెడ్డి ని డిమాండ్ చేశారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు హైదరాబాద్ లోని న్శషాబాద్ ఎయిర్ పోర్ట్ లో కమలాపురం గ్రామం లోని గుండెడ్ గ్రామం లో ఒక క్వారీ యజమాని నీ బెదించిన సంఘటన లో పోలీస్ సిబ్బంది అరెస్ట్ చేస్తున్నా సందర్భంగా రాష్ట్ర మంత్రి సీతక్క ఆ క్వారీ కీ బినామీ గా అయ్యుండి ఆ యొక్క క్వారీ నీ ఇల్లీగల్ గా నడిపిస్తున్నారు అని అంటూ సాయంత్రనికి అయన బెయిల్ పై వచ్చినప్పుడు ములుగు జిల్లా లో మంత్రి సీతక్క కాంట్రాక్టర్ ల దగ్గర డబ్బులు వసూల్ చేస్తున్నారు అని అసత్య ప్రచారం చేస్తూ నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు ఆధారాలు లేకుండా సీతక్క పై తప్పుడు ప్రచారం చేస్తూ అవినీతి ఆరోపణలు చేస్తు మాట్లాడిన హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి వాక్యలను పూర్తిగా ఎంక్వైరి చేసి కేసు నమోదు చేయాలి అని ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ ఐ కి కాంగ్రెస్ పార్టీ నాయకులు పిటిషన్ ఇచ్చిన ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి కర్రీ నాగేంద్ర బాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయ తుళ్ళ, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బడిశా ఆదినారాయణ,పల్లె శోభన్‌యువజన కాంగ్రెస్ నాయకులుఎడ్ల నరేష్, బూర్గుల సతీష్, మూగల చంటి, రాజు, సతీష్,తదితరులు పాల్గొన్నారు..



# బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలి

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 22 ప్రభాతవార్త :

కాంగ్రెస్‌పార్టీ తన మేనిఫెస్టోలో హామీఇచ్చిన మేరకు ఎలాంటి ఆంక్షలు షరతులు లేకుండా బిసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని బీసీ జాక్ రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థుల పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ సాధనకై బీసీ జాక్ నాయకులు దారబోయిన సతీష్ ఆధ్వర్యంలో హనుమకొండ ఏకశిలా పార్కు నందు జరిగిన బీసీల సత్యాగ్రహ దీక్షను ఉద్దేశించి డాక్టర్ శేషు మాట్లాడుతూ బీసీ విద్యార్థులకు చెల్లించే ఫీజు రియంబర్స్మెంట్ పై ఆంక్షలు పెట్టి నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి ఆహామీని అమలు చేయకుండా బీసీ విద్యార్థులను మోసం చేస్తుందని విమర్శించినారు. ఎంసెట్ లో పదివేల కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన బీసీ విద్యార్థులకు ప్రభుత్వం పూర్తి ఫీజు చెల్లించకుండా కేవలం 35వేల రూపాయల ఫీజులు మాత్రమే చెల్లించటం వలన బీసీ విద్యార్థులకి ఫీజులు చెల్లించటం ఆర్థిక భారంగా మారి ప్రొఫెషనల్ సాంకేతిక విద్యకు దూరమవుతున్నారని అభిప్రాయపడినారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండవ విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్న సందర్భంలోనైనా ప్రభుత్వం హామీ మేరకు ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బీసీ నాయకులు



నూతనకంటి ఆనందం మాట్లాడుతూ పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం క్రింద విదేశాలకు పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను 300నుండి 800కి పెంచే ప్రతిపాదనలకి సంబంధించిన ఫైల్ గత పది నెలలుగా ముఖ్యమంత్రి కార్యాలయంలో అనుమతి కోసం ఎదురుచూస్తున్నా ముఖ్యమంత్రి ఆ ఫైల్ పై సంతకం పెట్టకుండా బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తూ తరచూ సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి పూలే విదేశీ విద్యా జ్యోతి పథకానికి సంబంధించిన ఫైల్ పై సంతకం చేయాలని డిమాండ్ చేశారు.

**– సంచార జాతులకు అన్యాయం..: డాక్టర్ పాలడుగుల సురేందర్ (బిసి నాయకులు)**

బీసీల సంక్షేమానికి బీసీ కార్పొరేషన్ ఎంబీసీ ల సంక్షేమానికి ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన విధంగానే సంచార జాతుల సంక్షేమానికి సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కి లేఖల ద్వారా విజ్ఞప్తి చేసినా పట్టించుకోవటం లేదని బీసీ నాయకులు డాక్టర్ పాలడుగుల సురేందర్ విమర్శించారు. ప్రభుత్వం కేటాయించే బడ్జెట్ లో కానీ సంక్షేమ పథకాలలో కానీ సంచార జాతులకి అన్యాయం జరుగుతుంది మరియు వారికి చేరటం లేదు కాబట్టి సంచారజాతులను ఆదుకునే విధంగా సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

**– తప్పులతడక కులగణనతో బీసీలకు అన్యాయం..: డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ (బీసీనాయకులు)**

కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ని అమలు చేయకుండా బీసీలను మోసగిస్తుందని బీసీ నాయకులు డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ అన్నారు. తప్పుల తడక కులగణనతో బీసీలకు అన్యాయం చేసిందని, స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్లు సాధించడంలో వైఫల్యం చెందిందన్నారు. బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి 20వేల కోట్ల రూపాయలు కేటాయించకుండా మోసం చేసిందని మంత్రివర్గంలో ప్రాధాన్యత లేని శాఖలు కేటాయించి ముగ్గురికి మాత్రమే మంత్రులుగా అవకాశం కల్పించి బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఉద్యమాల ద్వారా ఎలాగైతే దేశవ్యాప్తంగా కుల గణన సాధించామో భవిష్యత్తులో ఉద్యమాల ద్వారానే బీసీ సమస్యలను పరిష్కరించుకుందామని బీసీల డిమాండ్లను సాధించుకుందామని దీక్షా శిబిరంలో బీసీ నాయకులు తీర్మానించారు.

బీసీల సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో బిసి నాయకులు చిన్నాల యశ్వంత్ యాదవ్, బండి డేనియల్, నేదునూరి రాజమౌళి, బుట్టి శామ్ యాదవ్, దారా జనార్ధన్, ఆకారపు మోహన్, కేడల ప్రసాద్, తాడిశెట్టి క్రాంతి, రాచకొండ ప్రవీణ్, వేణుమాధవ్ గౌడ్, డాక్టర్ తందు నాగయ్య, వంగపండ్ల నరేందర్, డాక్టర్ శ్రీనివాస్, కృష్ణకుమార్, హైమావతి బేబీ, డాక్టర్ విజయ్ ప్రకాష్, శ్రీధర్, దామోదర్ గోగికార్, రవీందర్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాటి సాంప్రదాయాన్ని గుర్తు చేసిన గిరిజన బాలబాలికలు

సంగెం, జూన్ 22, ప్రభాతవార్త

పూర్వకాలం నాటి సాంప్రదాయాన్ని గుర్తు చేసిన బాలబాలికలు వివరాల్లోకి వెళితే పూర్వకాలం నాటి వ్యవసాయ పనిముట్లు కాని నాటి వ్యవసాయం కాని ఆటపాటలు వివిధ రంగాల కళాసంప్రదాయాలు మరెన్నో గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఆయా కులమతాల సాంప్రదాయాలలో ఇందులో కొన్ని సాంప్రదాయాలు కనుమరుగు అవుతూ వస్తున్నాయి. నాటి సాంప్రదాయాల్లో భాగంగా పూర్వికులు గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగించే కప్పతల్లి ఆట నాడు ఈ కప్పతల్లి ఆటను ఎందుకు ఆడుకునేవారంటే వర్షాలు కురియని ఎడల కరువు కాటకాలు ముంచుకస్తున్న తరుణంలో పొలాల్లో వేసిన విత్తనాలు వర్షాలు





లేక ఎండిపోతున్న తరుణంలో నాడు గ్రామీణ ప్రాంతాల రైతు కుటుంబాలు అల్లాడి పోతున్న సమయంలో చిన్నపిల్లలచే కప్పతల్లి ఆట ఆడించే విధాన పరంగ ఒక రోకలి బండ మధ్యలో ఒక తెల్లని కొత్త వస్త్రంలో కప్పని కట్టి దానికి వేప ఆకులు కట్టి గ్రామని వీదుల గుండా తిరుగుతూ బొడ్రాయి దేవతలకు, శివాలయంలో గల లింగాలకు బిందెలతో జలార్చన చేసేవారు. అదేవిధిగా చిన్నపిల్లలతో జాలువారే బండపై బండపాషం పోసి వారిపై నాలికతో అద్దించేవారు. పెద్దవారైతే మహిళలు, పురుషలతో కలిసి మధ్యలో నీళ్ల బిందెపెట్టి అదులో వేపకొమ్మలు పెట్టి పసుపు కుంకుమలు చల్లి వర్షాలు కురియాలని సకల దేవతల పేర్లతో వర్ణించుకుంటూ పాటలు పడుతూ ఉయాల ఆటలు ఆడేవారు. ఈ సాంప్రదాయంలోనే భాగంలో వరంగల్ జిల్లా సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి రెవిన్యూ పరిధిలో గల సోమ్లాతండా గ్రామంలో కనుమరుగు అవుతున్న కప్పతల్లి ఆట సాంప్రదాయాన్ని గుర్తు చేయాలనే నేపథ్యంతోనే సోమ్లాతండా రైతులు చిన్నపిల్లలతో వర్షాలు కురియాలని వారిచే ఆదివారం రోజున గిరిజన సాంప్రదాయంలో భాగంగా చిన్న బాలికల నెత్తిలో గవ్వల జాడి కప్పి వాటిపై నీళ్ల బిందెలు ఎత్తుకొని బాలురతో పొడవైన కర్ర మధ్యలో తెల్లని వస్త్రంలో కప్పని అమర్చి దాని చుట్టు వేప కొమ్మలను కట్టి వారిచే సోమ్లాతండా నుంచి తీగరాజుపల్లి ఎన్టీఆర్ చౌరస్తా వరకు డప్పు చప్పుళ్లతో అట్లహాసంగా కప్పతల్లి ఆటలు నిర్వహించారు. ఈ కప్పతల్లి ఆటను నాటి పూర్వికులు మంత్ర ముగ్దులను చేసి నాటి సాంప్రదాయాన్ని నేటి తరానికి గుర్తు చేయడంతో ఈ ఆటను చూసే వారికి ఆశ్చర్య చిక్తులను కనబర్చింది. కప్పతల్లి ఆడిన బాలబాలికలు కలిసి అనంతరం స్థానిక దుర్గమ్మ దేవాలయ ప్రాంగణంలో గల శివలింగానికి జలార్చన చేశారు. ఈ కార్యక్రమంలో కప్పతల్లి ఆడిన బాలబాలికలు గుగులోతు సాహిత్య, బానోతు రోజ, బానోతు సింధు, బానోతు మానస, బానోతు అంజలి, బానోతు భరత్, గుగులోతు జగదీష్, మహిళా కుటుంబాల రైతులు బాదావత్ వనిత, బానోతు గంగి, బానోతు సుజాత, గుగులోతు రజిత, బానోతు పీరి, బానోతు సరోజన తదితర మహిళా రైతులు పురుషులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

# మాభూమి మాకు ఇప్పించండి

## సి సి కెమెరాలు పెట్టీ అక్రమనా దారుడు

## భేదిరింపులకు పాల్పడుచున్నారు

## భాదితులు డిమాండ్

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండలములోని దామెర గ్రామానికిచెందిన చిట్యాల మైసయ తండ్రి పుల్లయ్య గత 15ఏండ్ల క్రితం మృతి చెందగా వారి కుమారులైన చిట్యాల కొమురయ్య .చిట్యాల అశోక్ తండ్రి మృతితో కుమారులు ఆర్థికంగా వెనుకబడగా ఇదే ఆసరాగా తీసుకున్న పెద్ధనాన్న కుమారుడు 223,225,సర్వే నంబర్ లోని వ్యవసాయ భూమి ని కబ్జా చేశారని వారి ఆరోపణ మరియు 15 గ్నుటల ఇంటి స్థలాలలును కూడా స్వంత అవసరాలకు కబ్జా చేసి భూములను అమ్ముకోగా ఇంటి స్థలలను ఆక్రమించుకొని ఆయన మృతి చెందగా ఈమధ్య 1.ఎకర 20 గ్నుటల భూమిని గోపాల్ పూర్ గ్రామ నివాసి రియల్ ఎస్టేట్ వ్యాపారి అయినా హరిప్రసాద్ మోసపూర్వకంగా పేపర్ ను తయ్యారు చేసి వారి పేరు మీదకు కబ్జా చేసారని భాదితులు ఆరోపిస్తూ మాకు న్యాయం చెయ్యాలని స్థానిక పోలీసు స్టేషన్లో భాదితులు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా భాదితులు చిట్యాల కొమురయ్య మరియు అశోక్ మాట్లాడుతూ పూర్వం నుండి మాతాతల తండ్రుల నుండి సర్వేనంబర్ 222,223,225 లో గల న్నబర్లో దున్నుకొని జీవిస్తున్న క్రమములో హరిప్రసాద్ అనే వ్యక్తి మా భూమిని కబ్జా చేశారని ఆవేద చెందుతూ మీడియాతో వివరించారు.

# ఎల్కతుర్తిలో మొబైల్ దొగ్గాలు జేర బద్రం

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండల కేంద్రములో స్థానిక బస్టాండ్ లో నిత్యం కాలేజి విద్యార్థిని విద్యార్థులు రద్దీగా ఉండే బస్టాండ్ లో దొంగలు ఎక్కువగా తయ్యర య్యారని బాధితుడు సదిరం నరేష్ తెలిపారు నా చేతులో ఉన్న పోన్ బస్సు ఎక్కే ముందే రెండు సెకండ్లో దొన్గగలు కొట్టేశారని ప్రయాణికులు విద్యార్థులు బస్నాడ్ లో అప్రమత్తంగా ఉండి బస్సు ఎక్కలని బాధితుడు. మీడియతో తెలిపి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

# ఆర్ట్స్ కళాశాలలో ప్లాంటేషన్ ప్రోగ్రాం!

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 22 ప్రభాతవార్త :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మిషన్ పరివర్తననాశముక్త భారత్ అభియాన్‌ఖి సందర్భంగా ఆదివారం ఆర్ట్స్ కళాశాలలో ప్లానిటేషన్ ప్రోగ్రాం జిల్లా సంక్షేమ కార్యాలయం, యాంటీ నార్కోటిక్ సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ జయంతి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ సమతూల్యతను పెంపొందించడానికి మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ ఎన్సిసి అధికారులు డాక్టర్ నహీదా, డాక్టర్ స్వామి ఎన్‌సీసీ పదవ, ఎనిమిదవ బెటాలియన్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# గంధమల్ల తొందరగా పూర్తి చేయాలి




రాజాపేట, జూన్ 22 (ప్రభాతవార్త)

గంధమల్ల రిజర్వాయర్ 5 టీఎంసీలుగా పెంచి నిర్మాణం తొందరగా పూర్తి చేయాలని, తపాస్ పల్లి రిజర్వాయర్ ద్వారా రాజపేట మండలంలోని అన్ని గొలుసు కట్టు చెరువులకు నీరు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. రాజపేట మండలం సిపిఐ 13వ మహాసభ బేగంపేట పార్టీ కార్యాలయంలో నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రభుత్వాసుపత్రిని 50 పడకలకు పెంచాలని, గంధమల్ల రిజర్వాయర్ను 5 టీఎంసీలుగా పెంచి ఆలేరు నియోజకవర్గ రైతాంగానికి నీరు అందించాలని, తపాస్ పల్లి రిజర్వాయర్ ద్వారా రాజపేట మండలంలోని గొలుసు కట్టు చెరువులకు నీరు అందించాలని, ప్రభుత్వ భూములు అక్రమంగా వెంచర్లు చేస్తున్నారని కలెక్టర్ విచారణ చేయాలని, చల్లూరులో 322 సర్వే నెంబర్ లో, బేగంపేట 216 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిని కబ్జా దారుల నుంచి కాపాడాలని, మిగులు భూములు పేదలకు పంచాలని, చల్లూరు గ్రామ చెరువు కట్టను వెడల్పు చేసి బి.టి రోడ్డు ఏర్పాటు చేయాలని, రాజపేటలో బీసీ హాస్టల్ ఏర్పాటు చేయాలని, మండల కేంద్రం నుండి అన్ని మండలాలకు బస్సులు నడపాలని, వితంతు, బీడీ కార్మికులకు పెన్షన్లు మంజూరి చేయాలని, ఆధార్ కార్డుతో గల చిన్నచిన్న తప్పులను సవరించుటకు మండల కేంద్రంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి రాజయ్య, జిల్లా సహాయ కార్యదర్శి నానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, చెక్క వెంకటేశం, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గోరేటి రాములు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వీరబోయిన మహేందర్,, ఎడ్ల ప్రభాకర్, నంద మల్లేశం, ఆకుల బాల నరసయ్య పాల్గొన్నారు. సిపిఐ మండల కార్యదర్శిగా చిగుర్ల లింగం : సిపిఐ మండల కార్యదర్శిగా చిగుర్ల లింగం నాల్గవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన మహాసభలో సభ్యులు ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా మూల పోచయ్య, ఇంజ హేమలత, కార్యవర్గంలో ఎండి దస్తగిరి,జంగా అంజయ్య, మూల హరినాథ్, గొల్లూరి రాములు, బాహుపేట వెంకటయ్య, ఆకుల బాల నరసయ్య, ఒగ్గు కరుణాకర్ ఎన్నికయ్యారు.

# శ్రీ లక్ష్మీనరసింహునికి లక్ష పుష్పార్చన

భువనగిరి, జూన్ 22 (ప్రభాతవార్త)



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం లక్ష పుష్పార్చన సేవలు చేశారు.శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి ఏకాదశి పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవ మూర్తులను వివిధ పట్టువస్త్రాలు, బంగారు, వజ్ర వైఢూర్యాలతో దివ్య మనోహరంగా అలంకరించిన అర్చక స్వాములు ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు. వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ సహస్రనామాన్ని విలపించారు. సుగంధ పరిమళ పుష్పాలతో లక్ష పుష్పార్చన చేపట్టారు. పాంచరాత్రాగమానుసారంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అర్చకులు, వేదపండితులు, అధికారులు పాల్గొన్నారు. శ్రీ స్వామివారి హుండీ ఆదాయం రూ. 65, 60, 477 రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు చెప్పారు. ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న కారణంగా విఐపి దర్శనం గంట సమయము సర్వదర్శనం మూడు గంటల సమయం పట్టింది.శ్రీ స్వామి వారికి 3020మంది భక్తులు తలనీలాలు

# రోడ్డుప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం



జనగామ టౌన్, జూన్ 22 ప్రభాతవార్త :

రోడ్డుప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన ఆదివారం నెలకొంది. సంఘటనకు సంబంధించి యశ్వంతాపూర్ గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు జనగామ ఎస్‌హెచ్ఓ సంఘటన స్థలానికి సిబ్బందితో చేరుకుని పరిశీలించి తెలిపిన వివరాల మేరకు.... జనగామ జిల్లాకేంద్రంలోని యశ్వంతాపూర్ గ్రామంలో గుర్తుతెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో తీవ్ర గాయాలతో 40నుంచి 50సంవత్సరాల మధ్యవయసుగల ఓ గుర్తుతెలియని వ్యక్తి మరణించి ఉన్నాడని తెలిపారు. మృతుడు చామనఛాయ రంగుకలిగి ఒంటిపై నీలం, తెలుపు, నలుపు, పసుపురంగు గల ఫుల్‌షర్టు, ట్విల్స్ కంపెనీకి చెందిన 34సైజుగల బ్లూకలర్ జీన్స్‌ప్యాంట్, బెల్లంకలర్ ఆఫ్ బనియన్ ధరించి తలకు, రెండు కాళ్లకు, చేతులకు గాయాలు కలిగి ఉన్నాడని, మృతుడి కుడి చేతిపై "అమ్మానాన్న" అని పచ్చబొట్టు ఉందని, అదేవిధంగా కుడిచేతపైన "07(పాతవి) కత్తికాట్లు" ఉన్నాయని, ఉడ్‌లాండ్ అనే కంపెనీకి చెందిన బెల్టు, ఎరుపురంగు రెండువరుసల మొలతాడు ఉందని, పారగాన్ కంపెనీకి చెందిన బెల్లంకలర్ చెప్పులు ధరించి ఉన్నాడన్నారు. మృతుడికి సంబంధించిన ఎలాంటి వివరాలు లభించినా వెంటనే జనగామ పోలీసులకు ఎస్‌హెచ్ఓ జనగామ- 8712 685202, లేదా ఎస్ఐ - 8712 685260, జనగామ పోలీస్‌స్టేషన్ - 8712 685032 నంబర్లకు సమాచారం అందించాలని జనగామ ఎస్‌హెచ్ఓ తెలియచేశారు.

# ఇండ్ల లబ్ధిదారులకు కేటాయించిన ఇసుకను అడ్డుకోవద్దు



రఘునాథపల్లి, జూన్ 22 ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకోసం ప్రవేశపెట్టిన పేదవాడి సొంతింటికల నిజంచేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ప్రవేశపెట్టిందని, కానీ కొందరు దురుద్దేశంతో అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. ఆదివారం రఘునాథపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఇసుక రవాణా అడ్డుకుంటున్నారని సమాచారం తెలవడంతో ఇబ్రహీంపురం, మాదారం, లక్ష్మీతండా, దాసన్నగూడెం గ్రామాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల కొరకు ఇసుక తరలింపు కొరకు ఇసుక తరలింపును అడ్డుకోవద్దని ఆయా గ్రామాల రైతులకు నచ్చజెప్పి ఒప్పించారు. ఈసందర్భంగా ఇందిరమ్మ లబ్ధిదారులు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల జగదీష్‌చందర్ రెడ్డి, కోళ్ల రవిగౌడ్, లోనే శ్రవణ్, గొరిగి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇవాంజెలికల్ బాప్టిస్టు చర్చిలో నూతన కమిటీ ఎన్నిక

జనగామ కల్చరల్, జూన్ 22 ప్రభాతవార్త :



జనగామ పట్టణంలోని గిర్నిగడ్డ ఇవాంజెలికల్ బాప్టిస్టు చర్చిలో రెవ.డా.కెఎం.జాన్ ఆధ్వర్యంలో ఆదివారం రిజిస్టర్డ్ కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షులుగా రెవ.డా.యం.దేవసహాయం, ఉపాధ్యక్షులుగా లోకల శ్రీవన్‌కుమార్, కార్యదర్శిగా ఎ.జంగిటి భాస్కర్‌రావు, సహాయ కార్యదర్శిగా దూడి ఆనందరావు, కోశాధికారిగా ఎర్ర జోసెఫ్, కార్యవర్గ సభ్యులుగా యం.స్వరూప్‌రాజు, టి.సునీల్ ను ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఆదివారం నుంచి చర్చి కార్యక్రమాలు నడిపిస్తు సంఘ అభివృద్ధికోసం పాటుపడుతారని అధ్యక్షులు తెలిపారు. సంఘ సభ్యులంతా నూతన కమిటీని అభినందించి శుభాకాంక్షలు తెలియచేశారు.

జనగామ వార్త



# నాల్గవ అతిపెద్ద ఆర్థికశక్తిగా భారత్



బచ్చన్నపేట, జూన్ 22 ప్రభాతవార్త :

11సంవత్సరాల నరేంద్ర మోదీ పాలనలో అన్నిరంగాల అభివృద్ధితో పాటు ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ అభివృద్ధి చెందిన భారతావని లక్ష్యంగా అడుగులు వేస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు బేజాడి బీరప్ప అన్నారు. ఆదివారం బీజేపీ నాయకులు మాట్లాడుతూ పేదరిక నిర్మూలన వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతాంగ అభివృద్ధి పరిశ్రమల నిర్మాణం నిరుద్యోగ నిర్మూలన, దేశరక్షణ, ఆధునిక విద్యావిధానం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు రైల్వేలు, విమాన సదుపాయాలు అభివృద్ధితోపాటు వికసిత్ భారతీయ లక్ష్యంగా 11సంవత్సరాల భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ నాయకత్వంలో అడుగుడు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్, జనరల్ సెక్రెటరీ మిన్నెలాపురం జలంధర్, ఉపాధ్యక్షులు రాపల్లి చక్రపాణి, దాసారం ప్రవీణ్, మండల మెండలపాటి రమేష్, సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, పెండెం నాగేష్, కక్కెర్ల గణేష్, చంద్రం రాంబాబు, పరంధాములు తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ డ్రగ్స్‌పై అవగాహన




తరిగొప్పుల, జూన్ 22 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలకేంద్రంలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం స్థానిక ఎస్ఐ జి. శ్రీదేవి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. ముఖ్యంగా యువత సరదాగా తీసుకునే మత్తు వ్యసనంగా మారుతుందని, తమ భవిష్యత్తును నాశనం చేస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసు వారికి అందరూ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. తదనంతరం డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటు పడేందుకు అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది కనకరాజు, ప్రదీప్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అప్పులబాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య

జనగామ రూరల్, జూన్ 22 ప్రభాతవార్త :



చేసిన అప్పుల బాధ భరించలేక ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం నెలకొంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ మండలం శామీర్‌పేటకు చెందిన యాపల భాస్కర్(40)కు ఇద్దరు ఆడపిల్లలు కాగా, వారి ఇద్దరి వివాహం చేశాడని, ఈసందర్భంగా చేసిన అప్పులు అయ్యాయని, ఆ అప్పుల బాధ భరించలేక తనకు ఉన్న రెండు ఎకరాల వ్యవసాయ పొలంవద్ద చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది.

# పలు గ్రామాలకు బస్సు సర్వీసులు ప్రారంభం

**-వార్త కథనానికి స్పందన**

చెన్నారావుపేట, జూన్ 22, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాలకు ఆర్టీసి అధికారులు నూతన బస్సు సర్వీసులను ప్రారంభించారు. రోడ్డు నిర్మాణం పూర్తి బస్సు కోసం ఎదురుచూపు అంటూ ఇటీవలే వార్త దినపత్రికలో ప్రత్యేక కథనం వచ్చిన విషయం తెలిసిందే. మండలంలోని పాపయ్యపేట, ఎల్లాయిగూడెం, లింగగిరి మార్గాలలో రోడ్డు నిర్మాణాలు పూర్తి చేశారు. కాగా ఆయా మార్గాలను పరిశీలించిన నర్సంపేట ఆర్టీసి అధికారులు బస్సు సర్వీసులకు సిద్ధం అయ్యారు. ఈ మేరకు నర్సంపేట ఆర్టీసి డిపో నుండి చెన్నారావుపేట తిమ్మరాయినిపహాడ్, పాపయ్యపేట, బోజర్వు మీదుగా గూడూరు వరకు ఒక సర్వీసు అలాగే నర్సంపేట డిపో నుండి చెన్నారావుపేట, జల్లి, ఎల్లాయిగూడెం, పాపయ్యపేట, పదహారుచింతల్‌తండా, గుండెంగ నాగారం మీదుగా కేసముద్రం వరకు మరో బస్సు సర్వీసును ప్రారంభించారు. అలాగే చెన్నారావుపేట నెక్కొండ మీదుగా ఇనుగుర్తి, నెల్లికుదురు సర్వీసు సైతం ప్రారంభమైంది. దీంతో మండలంలో లింగగిరి మార్గంలో మినహా మిగతా అన్ని రూట్లల్లో ఆర్టీసి బస్సులు తిరుగుతున్నాయి. కాగా రోడ్ల నిర్మాణం పూర్తయి బస్సు సర్వీసులు తిరుగుతుండటంతో ఆయా మార్గాల్లో ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అలాగే లింగగిరి మార్గంలో సైతం బస్సు సర్వీసు ప్రారంభించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


రోడ్డు నిర్మాణం పూర్తి... బస్సు కోసం ఎదురుచూపు



**-త్వరలోనే అన్ని మర్గాల్లో బస్సు సర్వీసులు...**

**-డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి**

చెన్నారావుపేట మండలమే కాక నర్సంపేట డిపో పరిధిలోని అన్ని రూట్లల్లో సాధ్యమైనంత వరకు బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తామని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి ప్రభాతవార్తతో పేర్కొన్నారు. ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యమన్నారు. దీనికి ప్రయాణికులు సైతం సహకరించి ఆర్టీసి సేవలను వినియోగించుకోవాలన్నారు.




## మున్నూరుకాపు సంఘం నూతన కమిటి ఎన్నిక

చెన్నారావుపేట, జూన్ 22, ప్రభాతవార్త



మండలంలోని జల్లి గ్రామంలో మున్నూరుకాపు సంఘం నూతన కమిటిని సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటి అధ్యక్షుడిగా హింగ్లె సునిల్, ఉపాధ్యక్షులుగా తుమ్మెటి సుభాష్, ప్రధాన కార్యదర్శిగా మెండె విజేందర్, కోశాధికారిగా కస్తూరి వీరన్న, క్యాషియర్‌గా పిల్లల వీరన్నలు ఎన్నికయ్యారు. అలాగే సలహాదారులుగా రొట్టె జంపయ్య, సముద్రాల సుధాకర్, నూనె భాస్కర్, కస్తూరి వెంకటేశ్వర్లు, నూనె శ్రీను, నూనె వాస్‌దేవ్‌లు ఉన్నారు. అలాగే గౌరవ అద్యక్షులుగా సముద్రాల బిక్షపతి ఉండగా ఈ కార్యక్రమంలో నూనె దామోదర్, పొలిశెట్టి సతీష్, మెండె స్వామి, మర్రి సురేష్, గందె నాగులు, ఆకుల మహేష్, నాగరాజు, పొలిశెట్టి దేవేందర్‌లు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

నెక్కొండ, జూన్ 22, ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇండ్లకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం భూమిపూజ చేసి ప్రారంభించారు. మండలంలోని చంద్రుగొండ గ్రామంలో పండుగ వాతావరణంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి కార్యక్రమానికి భూమిపూజ చేసిన అనంతరం మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ద్యేయమన్నారు. అర్హులందరికి తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లును అందిస్తామన్నారు. నర్సంపేట పిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్; నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మాజీ జడ్పిటిసి బక్కి కవిత, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, నాయకులు ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు, కెవి.సుబ్బారెడ్డి, ఈదునూరి దిలీప్, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్‌రెడ్డి, మామిళ్ల మల్లారెడ్డి, బక్కి నరేష్, చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షుడు గోక అనిల్, నాయకులు తంశెట్టి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## తండా అభివృద్ధి కోసం ఏకమైన ప్రభుత్వ ఉద్యోగులు

నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త




మండలంలోని బోజ్యానాయక్‌తండా అభివృద్ధి కోసం ప్రభుత్వ ఉద్యోగులు ఏకం అయ్యారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా తాము పుట్టి పెరిగిన తండాను అభివృద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో తండాలోని 102మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెద్దమనుషుల ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తండా అభివృద్ధి కోసం సంక్షేమం కోసం విప్లవిత్మకమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. తండాలో విద్యలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సన్మానించారు. ప్రతి సంవత్సరం ఈ సంస్కృతి కొనసాగుతుందన్నారు. అదేవిధంగా బంజార సంస్కృతి, సాంప్రదయాలు, ఆచారాలను రేపటి తరానికి అందించడం కోసం అందరం కలిసి జరుపుకునేలా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన భూమిక పోషించిన డిఎస్పి భూక్యనారాయణ, ఎల్ఐసి ఉద్యోగి నాదం, సిఐలు భూక్య శంకర్, నునావత్ సాగర్, హెడ్‌కానిస్టెబుల్ భూక్య జంపయ్య, టీచర్ ఎన్.అర్జ్య, పాల్‌టెక్నిక్ లెక్చరర్ అజ్మీర శ్రీనివాస్, అజ్మీర సూరయ్య, భూక్య వీరన్న, డా.మహేష్, మోతిలాల్, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### సామాన్య రైతులందరికి కూడా

# భూభారతి సమస్య లేకుండా ప్రభుత్వం చూడాలి

నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త

సామాన్య రైతులందరికి కూడా భూభారతి సమస్య లేకుండా ప్రభుత్వం చూడాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, నర్సంపేట కన్వీనర్ పంజాల వెంకట్‌గౌడ్ అన్నారు. 2 ఉద్యమకారుల ఐక్యవేదిక నర్సంపేట డివిజన్ వికలాంగుల అధ్యక్షులుగా మోడం రామకృష్ణ నియమకం అయినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయనకు నియామకపు పత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము భూభారతి కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేయడం కోసం రెవిన్యూ శాఖను గ్రామాన తిరుగుతూ భూమి ఉన్న ప్రతి ఒక్కరి డాటా తీసుకొని పొందుపరుచుకోవడం జరుగుతుందని ఇదే విధానములో వేలాది మందికి రైతులందరికి సమాచారం లేక వారికి సరైన భూపత్రాలు లేక, గత ప్రభుత్వంలో తమ యొక్క భూముల రికార్డులు నమోదు కాక పూర్వం నైజం పరిపాలన నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్రం మొత్తంలో ప్రధాన సమస్య భూమి అని ఇందులో సంవత్సరాలు అయినా కూడా భూమి కొనుగోలు చేసిన వ్యక్తికి రికార్డులో భూమి లేక అమ్మిన వ్యక్తి చనిపోగా అమ్మిన వ్యక్తి యొక్క వారసులు కొనుగోలు చేసిన భూ యజమానిపై నానా విధాలుగా ఇబ్బందులు పడుతూ గొడవలకు దారి తీస్తూ ఈ గొడవలలో హాస్యం ప్రాణ నష్టం కూడా జరుగుతున్నాయని, నాటి నైజం కాలం నుండి నేటి భూభారతి, కార్యక్రమంలో రైతుల సమస్యలు భూమి కొనుగోలు చేసినటువంటి వ్యక్తుల వివరాలు చేర్పులు మార్పులకు అవకాశం ఇస్తూ భూభారతిలో అవినీతి లేకుండా రైతులు వ్యక్తులు వివిధ వర్గాల భూములు కొనుగోలు చేసినటువంటి వ్యక్తులందరికి అవినీతి అన్యాయం తావు లేకుండా నేటి ప్రభుత్వం చేయాలని గ్రామాలలో వందల సంవత్సరాల నుండి భూ సమస్యలు ఉన్నాయని దీనిని నిరంతరం రెవిన్యూ శాఖలో ఒక శాఖ ఏర్పాటు చేసి భూభారతికి నిరంతరం పరిరక్షణ పర్యవేక్షకులుగా ఉండి భూ సమస్యను శాశ్వతంగా కులాలకు మతాలకు వర్గాలకు బేదాలు లేకుండా అతి సామాన్య రైతులందరికి కూడా ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండి పర్యవేక్షిస్తూ భూభారతి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ సదానందం, సంఘ మహేందర్, కేగవర్‌సింగ్, జన్ను రవి, జాను శ్రీను, భూపతి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్ ఇప్పిస్తానని వృద్ధురాలి వద్ద చోరి

నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త



నర్సంపేట మార్కండేయ కాలనీకి చెందిన మాటేటి సరోజన(70) సర్వేశం(75) దంపతులు అంగడి సెంటర్లో కూరగాయాలు కొనేగుందుకు వెళితే పెన్షన్ ఇప్పిస్తానంటూ గుర్తు తెలియని వ్యక్తి మాయమాటలు చెప్పి ఫోటో తీయాలంటూ మెడలో మూడు తులాల పుస్తెలతాడు తీయమని చెప్పి, తన చేతిలో పెట్టుకొని పెన్షన్ ఫారమ్స్ జిరాక్స్ తీసుకొని రమ్మని చెప్పి పరారయ్యాడు. దీంతో మోసాన్ని గ్రహించిన వృద్ధ దంపతులు లబోదిబోమని పోలిసుస్టేషన్ని ఆశ్రయించారు.

# యాజమాన్య ట్రాన్స్ఫర్ విధానాలు సరికాదు

*భూపాలపల్లి, జూన్ 22, ప్రభాతవార్త*

సింగరేణి యాజమాన్యం ఇటీవల నాలుగు సంవత్సరాల కంటే ఎక్కువ సర్వీసు ఉన్న ఆఫీసు సిబ్బందిని ఇతర శాఖలోకి బదిలీ చేయాలని, మళ్లీ ఇదివరకటి శాఖకు బదిలీ చేయకూడదని, పరస్పర బదిలీలకు కఠిన నిబంధనలతో విడుదల చేసిన సర్క్యులర్ ను యాజమాన్యం సవరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు భూపాలపల్లి బ్రాంచి కార్యదర్శి కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు. అధికారులు ఐదు సంవత్సరాలు నుంచి ఒక ఏరియాలో పని చేయకూడదనే నిబంధనలను 10 సంవత్సరాలకు పెంచడం కొంతమంది అధికారుల అవినీతి పెరిగిపోయే ప్రమాదం ఉన్నదని, యాజమాన్యం ఇప్పటివరకు ట్రాన్స్ఫర్ పెట్టుకున్న వారిని పరిశీలించి నిర్ణయం తీసుకోకుండానే కొత్తగా కార్మికులకు మాత్రం నాలుగు సంవత్సరాలు నుంచి పని చేయకూడదంటూ ట్రాన్స్ఫర్ చేయడం వలన పరోక్షంగా అధికారులకు మరియు పైరవీకారులకు లబ్ధి చేకూరే విధంగా ఉన్నదని, దీనివలన ఆయా శాఖల్లో కొత్తగా వచ్చే వారు పనులు నేర్చుకోవడానికి సమయం పట్టడం వలన పెండింగ్లో పడే అవకాశం ఉన్నదని, కావున పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారం అన్ని మాతోనే మాట్లాడాలని చెబుతున్న గుర్తింపు సంఘం ఇలాంటి కఠిన నిబంధనలతో కూడిన సర్క్యులర్లను స్ట్రక్చరల్ సమావేశం నిర్వహించేంతవరకు ఈ సర్క్యులర్



ఎందుకు ఆపు చేయించ లేకపోయారని, దీనివలన తాజాగా భూపాలపల్లిలో దాదాపు 20 మందికి పైగా క్లరికల్ స్టాఫ్ ట్రాన్స్ఫర్లను ఆపాలన్నా రు. అంతేకాకుండా నైని బ్లాక్ కు పెట్టుకోవాలని నోటీసు బోర్డులు వేస్తూ ఎవరు పెట్టుకోకుంటే జూనియర్లను పంపిస్తామని ఇబ్బంది పెట్టడం సరికాదని, ఇప్పటికే క్లరికల్, సెక్యూరిటీ, ఫీట్టర్, ఎలక్ట్రిషన్, మైనింగ్ స్టాఫ్ సిబ్బంది తక్కువగా ఉన్నారని అవసరమైతే నైని బ్లాక్ కు వెళ్లే వారికోసం ప్రత్యేక నోటిఫికేషన్ ఇచ్చి తమ ఇష్టానుసారం ఉన్న వారిని పంపించాలని రాజయ్య కోరారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

*భూపాలపల్లి, జూన్ 22, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని బాతాల రాజన్న భవన్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో దాసరి జనార్ధన్ ఆధ్వరంలో సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి వర్కింగ్ ప్రెసిడెంట్ నీరెటి రాజన్న మాట్లాడుతూ జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే అఖిల భారత సమ్మె విజయవంతం చేయాలని కోరారు. దేశ వ్యాప్తంగా జూలై 9న జరగబోయే అఖిల భారత సమ్మె విజయవంతం కొరకై సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ .నాయకులు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా జూలై 9న జరగబోయే సమ్మెలో సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాల రక్షణ. కనీస వేతనాలు 30, వేలు పెంపు. ఉద్యోగ భద్రత. ఉపాధి హక్కుల సాధనకై దేశ రక్షణకై.



సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జరుగుతున్న సార్వత్రిక దేశవ్యాప్త సమ్మె అని అన్నారు. ఈ సమ్మెలో పాల్గొనీ విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ ఎన్నికలకు ముందు దేశవ్యాప్తంగా సంవత్సరానికి రెండు కోట్ల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని ప్రలోభాలు పలికి ప్రజల ఓట్లు తీసుకొని గద్దెక్కి ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఉన్నా ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరిస్తూగత 11 సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి పాలనల్లో దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ పరిశ్రమలు కోలిండియాలోని బొగ్గు గనులను అదేవిధంగా విమానాశ్రయాలను, రైల్వేలు, ఎల్ఐసి, ఓడరేవులను అనేక ప్రభుత్వ రంగ పరిశ్రమలను సంపూర్ణంగా బహుళ జాతి కంపెనీలకు బడా పెట్టుబడి దారులకు గుజరాతీలైన ఆదాని అంబానీలకు గుత్తదిపత్యంగా అప్పగిస్తూ, దేశంలో ఉన్నటువంటి కార్మిక వర్గాన్ని రోడ్డుమీద పడేస్తున్నారని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసనగా జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతం కోసం సంఘటిత సంఘటిత కార్మిక వర్గం సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని టి ఎస్ యూఎస్ కార్మిక సంఘం కార్మిక వర్గానికి పిలుపునిస్తున్నాం. ఈ సమావేశంలో టి ఎస్ యు ఎస్ కార్మిక సంఘం నాయకులుసమ్మొ రాజయ్య, వెంగళ కనకయ్య, గోడిసెల శ్రీహరి, కాసర్ల ప్రసాద్ రెడ్డి, ఎం.ఎఫ్ బేగ్, పిచంద్రశేఖర్, నామాల శ్రీనివాస్, బీరన్న, రాళ్ల బండి బాబు. తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

*భూపాలపల్లి, జూన్ 22, ప్రభాతవార్త*




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ మూడవ జిల్లా మహాసభను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ మహాసభకు డిహెచ్పిఎస్ జిల్లా నాయకురాలు పొన్నగంటి లావణ్య అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి రాజారత్నం హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. అంబేద్కర్ యోజన పథకాన్ని వెంటనే ప్రారంభించాలని కోరారు. ఇందిరమ్మ ఇంటి పథకానికిందా దళిత కుటుంబాలకు ఆరు లక్షల రూపాయలను కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న దళిత కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుధర్మ శాస్త్రాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని, అట్లాంటి ప్రయత్నాలను మనమందరం తిప్పికొట్టాలని కోరారు. వివిధ మండలాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించు కుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాసపల్లి భద్రయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు. ప్రవీణ్ కుమార్, నేరెళ్ల జోసెఫ్, పసరగొండ మహేందర్, బౌతు కమలాకర్, దొంతుల రవీందర్, రాజమోళి, గుర్రం సంపత్, రమేష్, రాజేష్, చిట్యాల పద్మ, బానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ నుంచి దూరంగా ఉండాలి

*భూపాలపల్లి, జూన్ 22, ప్రభాతవార్త*

యువత డ్రగ్స్ వంటి ప్రమాదకర మత్తు పదార్థాల వైపు ఆకర్షితమవుతున్న దృష్ట్యా, వారందరూ అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భూపాలపల్లి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరేష్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. యువత దేశ భవిష్యత్తు, వారు ఏ విధంగానైనా మత్తు పదార్థాలకు బానిసలైతే, అది వారి వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా, సమాజాన్ని కూడా ఛిద్రం చేస్తుంది. మత్తు పదార్థాలు తాత్కాలిక తృప్తిని కలిగించినప్పటికీ, దీర్ఘకాలికంగా శారీరక, మానసిక, ఆర్థిక నష్టాలను కలిగిస్తాయి. ప్రతి యువకుడు/యువతి తమ జీవిత ప్రయోజనాల్ని గుర్తించుకొని, ఇలాంటి వ్యసనాల నుంచి దూరంగా ఉండాలి. చదువు, ఉద్యోగం, కుటుంబం వంటి జీవిత పునాదులను మత్తు పదార్థాలు నాశనం చేస్తాయి. అందుకే 'డ్రగ్స్ కు నో' చెప్పడం అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా మారాలి అని తెలిపారు. పోలీసు శాఖ నిరంతరం డ్రగ్స్ వ్యసన వ్యతిరేక ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నాము. ప్రజలు కూడా పోలీసులు తోడు పడుతూ, ఇలాంటి భయంకర మత్తు పదార్థాల నిర్మూలనకు సహకరించాలని కోరారు.




## నూతన జిల్లా కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి, జూన్ 22, ప్రభాతవార్త*

జయశంకర్ జిల్లా భూపాలపల్లి కెమిస్ట్ !!డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు చెల్పూరు లో జరిగినవి. ఈయొక్క ఎన్నికలలో గౌరవ అధ్యక్షులుగా తౌటం ప్రభాకర్ (భూపాలపల్లి) అధ్యక్షుడుగా వంగర శ్రీనివాస్ (భూపాలపల్లి), జనరల్ సెక్రటరీగా పీచర రామకృష్ణ రావు (గారెపెల్లి), కోశాధికారిగా బండారి రమేష్ (భూపాలపల్లి) 2025 నుండి 2028 వరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగాయి. ఈయొక్క ఎన్నికలకు ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ , వరంగల్ జిల్లా అధ్యక్షులు మృత్యుంజయరెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎం వినోద్ , ఎన్నికల పరిశీలకులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజషన్ సెక్రటరీ కె. రాజేందర్, అన్ని మండలాలకు సంబంధించిన మెడికల్ షాప్ యజమానుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు.




## అంగడి బజార్ లో త్రాగునీటి బోరుకు మరమ్మతులు

**తోట జనార్ధన్ కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు**

*కాటారం, జూన్ 22, ప్రభాతవార్త*



కాటారం గ్రామపంచాయతీలోని అంగడి బజార్ లో బోరు మోటర్ చెడిపోయి నీటికీ ఇబ్బంది కావడంతో ఆ కాలనీలోని ప్రజలు మాజీ ఎంపీటీసీ సభ్యులు తోట జనార్ధన్ కి విన్నవించుకోవడంతో వెంటనే స్పందించిన తోట జనార్ధన్ కొత్త బోరు మోటర్ ఇప్పించడం జరిగిందని తెలిపారు. ..కొత్త బోరు మోటర్ ఇప్పించి నీటి సమస్యలను తీర్చినందుకు ఆ కాలనీవాసులు తోట జనార్ధన్ కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కాటారం మండలం ఇంచార్జ జోడు శ్రీనివాస్, కాలనీవాసులు తక్కలపల్లి చలపతిరావు, బొంతల బొంద్యాలు, తిరుపతి రెడ్డి, బట్టి రతన్ సింగ్, చీర్ల తిరుపతిరెడ్డి, బొంతల రవీందర్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# హక్కుల సాధన కోసం గొర్ల కాపర్లు ఐక్యం కావాలి

**గొల్ల కురుమ పిల్లలు ఉన్నత చదువులు చదవాలి**

**రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్,కేయూసీ ప్రొఫెసర్ గడ్డం కృష్ణ**

*మహబూబాబాద్ టౌన్ ప్రభాతవార్త జూన్ 22;*

గొర్రెలు మేకల పెంపకం దారుల తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ పిలుపునిచ్చారు. ఆదివారం గొర్రెల మేకల పెంపకదారుల సంఘం మహబూబాబాద్ జిల్లా 3వ మహాసభ శీలీజులి ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య అధ్యక్షతన జరిగింది. మహాసభకు ముందు సంఘం జెండాను ఆవిష్కరణ గౌరవ అధ్యక్షులు చెలగొల్ల మల్లయ్య జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కొమ్మనబోయిన శ్రీనివాస్ చిత్రపటానికి సంగం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ ప్రొఫెసర్ గడ్డం కృష్ణ. రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆలేటి యాదగిరి లు పూలమాలవేసి నివాళులర్పించారు . సంగం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కాసాని ఐలయ్య గారితో పాటు వివిధ ప్రమాదాల్లో మరణించిన వారందరికీ మహాసభలో సంతాప తీర్మానం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి గోవింద్ ప్రవేశ పెట్టారు. మహాసభ మోనం ప్రకటించింది. అనంతరం సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడత రవీందర్ ప్రొఫెసర్ గడ్డం కృష్ణ మాట్లాడుతూ, గొర్ల కాపరులు అనేక సమస్యతో అనేక రకాలుగా




ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెల మేకల పెంపకం అనేక పోరాటల ఫలితంగా కెసిఆర్ ప్రభుత్వం గొర్ల పంపిణీ చేస్తామని ప్రకటించింది సగం మందికి పంపిణీ చేసి, మిగతా సగం మందిని డీడీలు కట్టించుకుని పంపిణీ చేయకుండా మోసం చేసింది. గత ఎన్నికల ముందు టిఆర్ఎస్ ప్రభుత్వం గొర్ల పంపిణీ చేయలేదని నేను అధికారంలోకి వస్తే గొర్రెల పంపిణీ రెండు లక్షల ద్వారా నగదు బదిలీ చేస్తామని కామారెడ్డిలో జరిగిన బీసీ డెకరేషన్ కాంగ్రెస్ మేనిఫెస్టో పేజీ నెంబర్ 15 .16.17 పెట్టింది. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతుంది. రెండు సంవత్సరాలు అవుతున్నా టిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన డీడీలను వపాస్ ఇచ్చింది. గొర్ల పంపిణీ చేయలేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించింది గొర్ల కాపలా అకౌంట్లో రెండు లక్షల నగదు బదులు చేయాలని ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ గడ్డం కృష్ణ మాట్లాడుతూ గొల్ల కురుమ కుటుంబంలో పుట్టిన పిల్ల ఉన్నత చదువులు చదువుకునే ప్రయోజకులు కావాలని ఆయన అన్నారు. యువత సమాజం పట్ల అవగాహన. సామాజిక సేవ కలిగి ఉండాలని గొర్ల కాపలా కు అండగా యువత నిలబడాలని సమాజంలో గౌరవంగా జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య ఆలేటి యాదగిరి. డాక్టర్ శ్రీమతి జంగా వసుమతి యాదవ్ గారు మాట్లాడారు సంగం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు మూడు సంవత్సరాల కాలంలో జరిగిన కార్యక్రమాల రిపోర్టును మహాసభలో ప్రవేశపెట్టారు . ఈ రిపోర్టుపై అన్ని మండలాల నుండి హాజరైన ప్రతినిధులు మాట్లాడారు రిపోర్టును ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

**తీర్మానాలు** :కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రెండు లక్షల నగదు బదిలీనిగొర్ల కాపర్ల అకౌంట్ లో వేయాలి ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్ల కాపరులకు 10 లక్షల ఎక్స్‌గ్రేషన్ ఇవ్వాలి. చనిపోయిన గొర్లు మేకలకు ప్రభుత్వమే ఇన్సిడెంట్ సౌకర్యం కల్పించాలి. ఈ తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు కేశబోయిన మల్లయ్య, చిన్నాల కట్టమల్లు, నూకల లక్ష్మీ ్మనారాయణ, సోమనబోయిన లింగయ్య, గంద్రకోటి కుమార్, మానుక సురేందర్, చిన్నబోయిన అశోక్, సూరబోయిన బిక్షపతి, .రమేష్. రేఖ దేవేందర్ కుండే అశోక్, చెట్లరాములు, గుండెబోయిన సత్యనారాయణ, పర్శబోయిన మహేష్, వెంకటేష్, చందు మల్లయ్య, దేవనబోయిన మల్లయ్య, ఆమడగాని రఘు, ఎడ్ల శ్రీనివాస్, నేతుల రాకేష్, సత్తిదోని, రమేష్, నరసయ్య మంచాల హరీష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.




## రైతు భరోసా నిధులు విడుదలతో రైతుల కళ్ళలో ఆనందం

**కాంగ్రెస్ నాయకులు పోతుగంటి సుమన్**

*బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 22.*



ఖరీఫ్ పంటల ప్రారంభంలోనే అన్నదాతల కళ్ళలో ఆనందం నింపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కావడంతో రైతులు ఆనందం వ్యక్తపరుస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పోతుగంటి సుమన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ వానాకాలంలో సాగుకు సిద్ధమవుతున్న సమయంలో రైతులకు ఆర్థికంగా అండగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసిందని అన్నారు. రైతు భరోసాతో విత్తనాలు, ఎరువులు ఇతర సాగు అవసరాలు తీరుతాయని దీనితో రైతుల అవసరాలకు మేలు చేసిన వారయ్యారని అన్నారు. రైతుల అభివృద్ధి లక్ష ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తూ, భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చబోతున్నారని అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించాలి

**బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్**

*బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 22.*



ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 11 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం బయ్యారం మండలంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ మోడీ ప్రభుత్వ పాలన పనితీరుపై మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏ ఒక్క అవినీతి మచ్చ లేకుండా ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాలన కొనసాగిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో రాష్ట్రాలను ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. తెలంగాణలో అధికార దాహంతో ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తూ గతంలో బిఆర్ఎస్, ప్రస్తుతం అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉచితల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఇప్పటికైనా అప్రమత్తంగా ఉండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

## ఆశాలకు స్థిర వేతనం 26 వేలు ఇవ్వాలి

**నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**

**జూలై 9న సార్వత్రిక సమ్మెను ఆశాలు జయప్రదం చేయాలి**

**ఆశా యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి**

*మహబూబాబాద్ బ్యూరో ప్రభాతవార్త జూన్ 22;*



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆశా వర్కర్లకు స్థిర వేతనం 26 వేలు ఇవ్వాలని, పెట్టుబడిదారుల లాభాల కోసం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో ఆశాలు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జగన్నాథం భవనంలో ఆశా యూనియన్ జిల్లా కమిటీ సమావేశం ఉపేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మాధవి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడి దారులు, కాంట్రాక్టర్ల ప్రయోజనాలు, లాభాల కోసం కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేసేందుకే ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని తెలిపారు. లేబర్ కోడ్ ల అమలులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎనిమిది గంటల నుండి పన్నెండు గంటలకు పనిని పెంచి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. గత అనేక సంవత్సరాలుగా ప్రజలకు వైద్య సేవలందిస్తున్న ఆశాను కార్మికులుగా గుర్తించాలని, స్థిర వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదకరమైన లేబర్ కోడ్ లను రద్దు, కార్మిక హక్కుల పరిరక్షణతో పాటు కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత, ధరలు తగ్గిచాలని జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని ఆశా వర్కర్లు ఐక్యంగా కదిలి జయప్రదం చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు హసీనా, స్వరూప, రేణుక, కరుణ, చంద్రకళ, నిర్మల, రాధ, జ్యోతి, నీలా, సునీత తదితరులు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టం 2009 ను అమలు చేయాలి

**- జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

*కొత్తగూడెం టౌన్, జూన్ 22 - ప్రభాతవార్త:*

విద్యాహక్కు చట్టం 2009 ను అమలు చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ జేబీపీ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రకారం దేశంలోని 6 నుండి 14 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాల్సి ఉండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు ప్రైవేటు విద్యాసంస్థలలో 25 శాతం రిజర్వేషన్ కల్పించాలని, 2009 లో చట్టం చేసినా విద్యాహక్కు చట్టాన్ని ఏ ప్రైవేట్ పాఠశాలలు అమలు చేయడం లేదని ఆరోపించారు. పాలకులే పాఠశాలలు, కళాశాలలు నిర్వహిస్తూ ఉండటం చేత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగానికి అరకొర నిధులు కేటాయించాడం మూలంగా విద్యా రంగం సంక్షోభంలో పడి అట్టడగు వర్గాల విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్యాహక్కు చట్టం 2009 అమలు కొరకు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవి కుమార్, వంగా రవిశంకర్, పూణెం మురళి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## 4025 కేజీల నల్లబెల్లం, 20 కేజీల పట్టిక పట్టివేత

*పాల్వంచ టౌన్, జూన్ 22 - ప్రభాతవార్త:*



నాటు సారాయి తయారీ కి ఉపయోగించే 4025 కేజీల నల్ల బెల్లం, 20 కేజీల పటిక తో పాటు వాటిని తరలించే బొలెరో పికప్ వాహనాన్ని పట్టుకున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ డీసీ బి.జనార్ధన్ రెడ్డి, ఏసీ బి.గణేష్, ఏఈఎస్ తిరుపతిల ఆదేశాల మేరకు దమ్మపేట సెంటర్, పాల్వంచలో వాహన తనిఖీలు నిర్వహించగా బొలెరో పికప్ వాహనము నందు 4025 కేజీల నల్ల బెల్లం, 20 కేజీల పటిక , 10 లీటర్ల నాటు సారాయి, 2 సెల్ ఫోన్ లు, ఇద్దరు ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం ఎస్‌హెచ్‌వో ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పాల్వంచ లో అప్పగించనైనది.. ఇట్టి తనిఖీలలో ఎస్సై హరి రావు, హెడ్ కానిస్టేబుల్ కరీం, కానిస్టేబుల్స్ వెంకట్, హరీశ్, వీరబాబు పాల్గొన్నారు.. మత్తు పదార్థాల రవాణా, వినియోగం గురించి ఏదైనా సమాచారం ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు డయల్ చేసి తెలియజేయగలరు.

# పిఆర్‌టియుటిఎస్ జిల్లా నూతన అధ్యక్షుడిగా నర్సయ్య

**- కమిటీ మోసాలను సహించేది లేదు**

*పాల్వంచ టౌన్, జూన్ 22 - ప్రభాతవార్త:*

పి ఆర్ టి యు టి ఎస్ నూతన జిల్లా కమిటీని ఆదివారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో వెల్లడించారు.. ఈనెల 19వ పాల్వంచలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ప్రకటించిన కమిటీని ఆదివారం అధికారిక కమిటీగా ప్రకటిస్తూ ఆ కమిటీ అధ్యక్షులుగా పూనేం నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్ లను ప్రకటిస్తూ విలేకరులకు పరిచయం చేశారు. 14వ తేదీన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో కొందరు అధ్యక్ష కార్యదర్శులుగా ప్రకటించుకోవడం చల్లదంటూ తెల్లదంటూ చెల్లదు అంటూ పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి ఈనెల 19వ తేదీన అధికారికంగా ప్రకటించిన జాబితాను విలేకరులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.... ఈ నెల 14వ తేదీన శనివారం పాల్వంచ పట్టణ టిటిడి కళ్యాణ మండపంలో జరిగినటువంటి



సమావేశంలో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అడ్ హక్ పద్ధతిలో జిల్లా అధ్యక్షుడిగా నన్ను నియమించడం జరిగినది. 19వ తేదీన అడ్ హక్ పద్ధతిలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షునిగా భుక్య భాస్కర్, తేజావత్ రవీందర్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలుగా కళావతి నియమించడం జరిగింది. పి ఆర్ టి యు టి ఎస్ కు మరో అనుబంధ సంస్థలు గాని సంఘాలు గాని లేవని ప్రకటించారు. గతంలో సస్పెండ్ కు గురి అయిన డి వెంకటేశ్వర్లు తనకు తాను జిల్లా అధ్యక్షునిగా ప్రకటించుకోవడానికి సరికాదని తెలిపారు. సంఘాన్ని అడ్డుపెట్టుకొని జిల్లా కేంద్రముగాను పి ఆర్ టి యు టీఎస్ భవన నిర్మాణానికి కనిష్ట ం గా 5000 నుండి రెండు లక్షల రూపాయల వరకు వసూలు చేశారని, హౌసింగ్ సొసైటీ పేరుతో 1500 చొప్పున 750 మంది ఉపాధ్యాయుల తీసుకున్నట్లు ప్రాథమిక సమాచారం ఉంది. ఇటువంటి మోసాలకు పాల్పడిన వ్యక్తికి జిల్లా ప్రధాన కార్యదర్శి గా కొనసాగుతున్న రవి మద్దతు తెలపడం సరికాదంటూ రాష్ట్ర కమిటీ తనను కూడా సస్పెండ్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ వారు చేసుకున్నటువంటి ప్రకటన పై రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్ రావు, రవీందర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కళావతి రాష్ట్ర కార్యదర్శి చందు, మోహన్ జిల్లా ఉపాధ్యక్షులు రామారావు, మండల బాధ్యులు, రమేష్, శ్రీకాంత్, శ్రీ రాములు, రమేష్ బాబు, అరుణ, ఉమా, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## జనహిత ఫౌండేషన్ చేయూత

*పాల్వంచ టౌన్, జూన్ 22 - ప్రభాతవార్త:*



పాల్వంచ లో ఉన్నటువంటి జనహిత ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారము రోజున అశ్వారావుపేట మండలము, నందిపాడు గ్రామంలో ఉన్నటువంటి సోలం కాంతారావు గత ఆరో నెలలుగా గొంతు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. భార్య సమ్మక్క కాంతారావు ఇద్దరు కూలి పనికి వెళ్తేనే ఇల్లు గడుస్తుంది కాంతారావు అనారోగ్య కారణంగా సమ్మక్క కూడా తనను చూసుకోవటానికి ఇంటి వద్దనే ఉంటూకూలి పనికి వెళ్లడం లేదు ఇల్లు గడవడం కష్టంగా ఉంది హైదరాబాదు హాస్పిటల్ కి వెళ్లి రావటానికి కూడా వారి దగ్గర రవాణా చార్జీలు కూడా లేవు చాలా కష్టంగా ఉంది అని చెప్పారు వార్తలలో వచ్చిన కథనాలు విని జనహితా ఫౌండేషన్ సభ్యులుచలించి వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగినది జనహితా ఫౌండేషన్ అధ్యక్షురాలు బేరా శ్రీలక్ష్మి స్వయంగా వారిని ఇంటికి వెళ్లి కలిసి వారికి సహాయం చేయడం జరిగినది.

## పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన సీతక్క

*కొత్తగూడెం టౌన్, జూన్ 22 - ప్రభాతవార్త:*

రామవరం ప్రాంతానికి చెందిన వెంపటి ఉప్పలయ్య, పతంగి రాజారాం ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం వారి దశదినకర్మ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపుసీతాలక్ష్మి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. కన్నీటి పర్యంతమవుతున్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అన్ని విధాల అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, పూర్ణచందర్, నాగరాజు, లక్కీ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

*పాల్వంచ టౌన్, జూన్ 22 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండలంలోని పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అన్నప్రాసనలు, బోనాలు సమర్పించుకున్నారు. క్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావులు పర్యవేక్షించారు.

## పనులను వేగవంతంగా పూర్తిచేయాలి

**- మణుగూరులో కోడిపుంజువాగు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22 :*

మణుగూరు మండల కేంద్రంలో కోడిపుంజులవాగు పూడికతీత పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పనులను రూ.60లక్షల వ్యయంతో చేపట్టినట్లు వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పనులు వేగవంతంగా పూర్తిచేయాలని అన్నారు. వర్షాలు రాకముందే పనులు పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని, ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ రమేష్‌బాబు, ఏఈ సక్రూ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, కూచిపూడి బాబు, సామా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన సీపీఐ పోరాటాలు

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22 :*

ప్రజల పక్షాన సీపీఐ నిరంతర పోరాటాలు చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా పీవీకాలనీలోని ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 26న మణుగూరు మండల, పట్టణ సీపీఐ మహాసభలను స్థానిక కిన్నెర కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు ఈ మహాసభలకు పెద్దఎత్తున కార్యకర్తలు, కార్మికులు తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో సర్రెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మికుమారి, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, వై.రాంగోపాల్, రామనర్సయ్య, జీవీ, పుల్లారావు, మేకల ఈశ్వర్‌రావు, ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, జక్కుల రాజబాబు, తోట రమేష్, చింతల దశరథం, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పత్రాలు అందజేయడం అభినందనీయం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22 :*

సింగరేణి సంస్థ యాజమాన్యం ఈపీ ఆపరేటర్లకు ఏగ్రేడు పదోన్నతుల పత్రాలు అందజేయడం అభినందనీయమని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) ఏరియా బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం మణుగూరు ఏరియాలో 13మంది ఈపీ ఆపరేటర్లకు ఏగ్రేడు పదోన్నతి పత్రాలు ఇచ్చి వారిని ప్రోత్సహిస్తుందన్నారు. ఈపీ ఆపరేటర్లకు సంబంధించిన సీగ్రేడు టెస్ట్ గురించి ఏరియా కార్మికులు ఎదురుచూస్తున్నారని, వారందరి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సకాలంలో గ్రేడు అర్హత పరీక్ష నిర్వహించాలని ఆయన కోరారు. సకాలంలో ఈపీ ఆపరేటర్లకు ఏగ్రేడు పదోన్నతి పత్రాలు అందించిన ఏరియా జీఎం దుర్గం రామచందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.




## కవి రాజిరెడ్డికికి ఆంధ్రప్రదేశ్ లో పురస్కారం

*ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 22*



కవితకు కాదేది అనర్హం అన్నట్లు ఎల్లలు దాటిన కవితా మాధుర్యంతో తను పుట్టిన గ్రామానికి పేరు తెచ్చిన సందర్భం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ కవి శీలం రాజిరెడ్డికి ఆదివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ శ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడలోని పిఠాపురం రాజావారి కళాశాలలో ని ఆడిటోరియంలో జరిగిన కవి సమ్మేళనంలో రైతుల అవస్థలపై చేసిన కవితా పటణంతో ప్రతి మనసు ఆలోచింపజేసే విధంగా కవిత రాసినందుకు గజమాలతో సత్కరించి పురస్కారం అందజేశినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేధిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, ఈశ్వటరీ నాగభూషనం, చిట్టె లలిత మొదలగు వారు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో డయాలసిస్ చేయాలి

*నెల్లికుదురు, జూన్ 22, ప్రభాతవార్త*



నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రభుత్వ దావకానలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి డయాలసిస్ పేషెంట్లను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను కోరుతున్నట్లు డయాలసిస్ పేషెంట్ చంద్రమోళి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చాలామంది డయాలసిస్ పేషెంట్లు ఉన్నారని వారు వివిధ మారుమూల ప్రాంతం నుండి మండల హెడ్ క్వార్టర్ నెల్లికుదురుకు చేరుకొని మహబూబాబాద్ కి వెళ్లి సరికి ఒకొకసారి టైం సరిపోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. డయాలసిస్ చేయించుకొని తిరిగి సాయంత్రం హెడ్ క్వార్టర్ కు చేరుకోవడానికి సాయంత్రం ఏడూ గంటలు అయితే బస్సు మహబూబాద్ నుండి తొర్రూరు వెళ్లే బస్సులు లేక ఇబ్బందుల పాలు అవుతున్నారని అన్నారు కొంతమంది సాయంత్ర షిఫ్ట్ వారు డయాలసిస్ చేసుకుంటే నైట్ ఆసుపత్రిలోనే పండుకోవాల్సి నా సందర్భాలు ఉంటున్నాయని తెలిపారు. డయాలసిస్ చేయించుకొని ఉన్న పేషెంట్ రెస్ట్ లో ఉండాలి కానీ డయాలసిస్ చేసుకున్నాక మహబూబాబాద్ నుంచి నెల్లికుదురుకి 27 కిలోమీటర్ల దూరంలో బస్సులో వస్తుంటే బస్సు శబ్దానికి చాలా నొప్పి మెడ నొప్పులు వచ్చి కూర్చోలేక నడుముల నొప్పితో ఇబ్బందుల పాలవుతున్నారని తెలిపారు. మళ్లీ మారుమూల ప్రాంతానికి వెళ్లాలంటే బస్సు సౌకర్యాలు లేక ఆటోలో వెళ్లాల్సిన సందర్భం ఉంటుంది ఆటోకు కిరాయి ఖర్చులు ఎక్కువ అవుతున్నాయి. కావున ప్రభుత్వం అధికారులు స్పందించి మండల హెడ్ క్వార్టర్ లో కనీసం ఒక ఐదు నిమిషాలు ఏర్పాటు చేసి పేషెంట్లను ఆదుకోవాలని కోరుతున్నట్లు పేషెంట్లు తెలిపారు

## చిన్నారులను ఆశీర్వదించిన 'కాపు'

*కొత్తగూడెం టౌన్, జూన్ 22 - ప్రభాతవార్త:*



లక్ష్మీదేవిపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు మనవడు పంచకట్టు వేడుక, మనవరాలి వస్త్రాలంకరణ వేడుకకు కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ దంపతులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్స్ రుక్మంగాధర్ బండారి, అంబుల వేణుగోపాల్, రావి రాంబాబు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, పూర్ణచందర్, నాగరాజు, లక్కీ పాల్గొన్నారు.

# ఇదీ ఎన్‌హెచ్ రోడ్డు పరిస్థితి..!

## వాహనం పార్కింగ్ చేస్తే దిగబాటు

## గూడూరులో అస్తవ్యస్తంగా పనులు

*గూడూరు, జూన్ 22, ప్రభాతవార్త*

గూడూరులోని జాతీయ రహదారికి ఒకవైపు కొనసాగుతున్న సిమెంట్ బ్రిక్స్ పెవ్‌మెంట్ పనుల అస్తవ్యస్త పరిస్థితికి ఈ సంఘటన అద్దం పడుతుంది. కాంట్రాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యానికి, భాధ్యతా రాహిత్యానికి నిదర్శనంగా నిలుస్తున్న ఈ పరిస్థితిపై పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గూడూరు ఎన్‌హెచ్ నిర్మాణపనులు కొనసాగుతున్న పరంపరలో రోడ్డుకు రెండువైపులా సిమెంట్ బ్రిక్స్ తో పెవ్‌మెంట్ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మట్టిని తోడి ఒక పక్క బ్రిక్స్ తో నిర్మాణం మొదలు పెట్టారు. ఈ పనులు ప్రారంభమై నాలుగు మాసాలు కావస్తుండగా వాటిని అర్థాంతరంగా నిలిపివేసారు. చేసిన వరకైనా పనులు నాణ్యతగా చేయకపోవడంతో బ్రిక్స్ పరచిన పలు చోట్ల కుంగిపోయి గుంతలుగా మారింది. ఆలస్యంగా, అస్తవ్యస్తంగా కొనసాగుతున్న పనుల తీరు గురించి ఈనెల 3న 'వార్త' దినపత్రికలో 'అస్తవ్యస్తంగా రోడ్డు సైడు నిర్మాణ పనులు...వేగంగా ముందుకు సాగని పనులు' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. ఆ తర్వాత ఇప్పటి వరకు మళ్లీ ఈ పెవ్‌మెంట్ నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. దీనిపై ఎన్‌హెచ్ అధికారులను ప్రశ్నించినప్పటికీ ఆశించిన సమాధానం రావడంలేదు. పనులు జరుగుతున్నప్పుడు సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఈ అస్తవ్యస్త పరిస్థితికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాగా నిర్మాణంలో ఉన్న పెవ్‌మెంట్‌పై శనివారం పార్కింగ్ చేసిన లారీ ఒకటి అందులో దిగబడిపోయింది. మట్టిలోడుతో మహబూబాబాద్ వైపు వెళుతున్న ఈ లారీని రోడ్డు పక్కకు కొత్తగా నిర్మించిన సిమెంట్ బ్రిక్స్ ప్లాట్‌ఫాంపై డ్రైవర్ పార్క్ చేసాడు. ఆ తర్వాత లారీని అక్కడి నుండి కదిలించే క్రమంలో వెనక చక్రాలు దిగబడిపోయాయి. అంతకుముందే ఈ సిమెంట్ బ్రిక్స్ రోడ్డుపై అక్కడక్కడ గుంతలుగా మారి ఉండడాన్ని గమనించని డ్రైవర్ లారీని పార్క్ చేయడంతో అది దిగబడిపోయింది. దిగబడిన లారీని ఒక రోజంతా బయటికి తీయలేని పరిస్థితిలో అలాగే ఉంచారు. బిటి రోడ్డుకు ధీటుగా



ఉండాల్సిన సైడ్ సిసి రోడ్డు ఈ విధంగా ఆదిలోనే దిగబాటుకు గురైతే ముందుముందు పరిస్థితి ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎన్‌హెచ్ నిర్మాణ పనులకు సంబంధించి పట్టణ పరిధి వరకు ఏ పని చేసినా తీవ్రజాప్యం చోటు చేసుకుంటున్నదని, ఈ వ్యవహారంపై అధికారులు పట్టింపులేని ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఈ నిర్మాణ పనులపై దృష్టి సారించి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరుతున్నారు. అస్తవ్యస్తంగా చేపట్టిన సిమెంట్‌బ్రిక్స్ నిర్మాణాన్ని తొలిగించి తిరిగి నాణ్యతతో చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.




## ఆటో యూనియన్ కార్యవర్గ ఎన్నిక

*కేసముద్రం, జూన్ 22, ప్రభాతవార్త*



తెలంగాణ ఆటో యూనియన్ ఉప్పరపల్లి శాఖ నూతన కార్యవర్గ ఎన్నికను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ల సమావేశంలో అధ్యక్షుడిగా బండారు కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా బట్టు నాగేశ్వర్‌రావు, కార్యదర్శిగా పలుస సంజీవ, గౌరవ అధ్యక్షుడిగా జోగు మల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని సురేందర్, కొబ్బరి కృష్ణ, కంచ కుమారస్వామి, మంద రవి, సదానందం పాల్గొన్నారు.

# వానల కోసం వనం బాట

*గూడూరు, జూన్ 22, ప్రభాతవార్త*

ముందే మురిపించిన కాలం రైతన్నను మళ్లీ ఏడిపించే పరిస్థితికి తీసుకురావడంతో గ్రామాల్లో ఆందోళన మొదలైంది. ఈసారి రుతుపవనాలు ముందస్తుగా రావడంతో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ఆశపడ్డ రైతు కుటుంబాలు ప్రత్యక్షంగా ఎదురవుతున్న పరిస్థితులు చూసి నిరాశకు గురవుతున్నాయి. రోహిణీలోనే వర్షాలు కురియడంతో ప్రత్తి, మొక్కజొన్న, పెసర సాగుకు ఉపక్రమించిన రైతన్నలు ప్రస్తుతం వర్షపు చుక్కల కోసం ఆకాశంవైపు చూడాల్సి వస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో వరుణుడి కరుణ కొరకు తాపత్రయపడుతున్నారు. కొన్నిచోట్ల కప్పతల్లి ఆటలు, కొన్ని చోట్ల వరదపాశం పాట్లు పడుతూ వనదేవతలను మొక్కుకోవడానికి వనభోజనాలకు కూడా వెళుతున్నారు. ఈ క్రమంలో ఆదివారం మండలంలోని పలు



గ్రామాల్లో రైతు కుటుంబాలు అడవిబాట పట్టాయి. చెట్ల నీడన వంట చేసుకొని వనభోజన కార్యక్రమం చేపట్టారు. వానలు సమృద్ధిగా కురియాలని దేవతలకు మొక్కుకున్నారు.

## కిషన్ పురా లో నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టివేత

*జూన్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



హనుమకొండ కిషన్ పుర ఏరియాలో ఒక పాన్ షాప్ లో నిషేధిత పొగాకు ఉత్పత్తులను అక్రమంగా నిల్వ ఉంచి అమ్ముతున్న పాన్ షాప్ ఓనర్ కనుకుంట్ల శివను పట్టుకొని అతని వద్దనుండి 8039 రూపాయల విలువగల నిషేధిత పొగ ఉత్పత్తులను స్వాధీనపరచుకొని కేసు నమోదు చేయడం జరిగిందని హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ తెలిపారు. నిషేధిత ఉత్పత్తులు పట్టుకున్న ఎస్ఐ పరశురాములు, మరియు బ్లూ కోర్ట్ సిబ్బంది రాజు, తిరువర్ధన్లను సిఐ మచ్చ శివకుమార్ అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## భద్రకాళీ అమ్మవారి ఆచారాలను మార్చాలని చూస్తే ఊరుకునేది లేదు

*జూన్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ఒరుగల్లు ప్రజల ఇలవేల్పు శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆలయ విశిష్టతను, ప్రజల విశ్వాసం, ఆచార వ్యవహారాల పై తప్పుడు నిర్ణయాలు తీసుకుంటు... వందల సంవత్సరాల చరిత్ర గల భద్రకాళీ అమ్మవారి ఆలయంలో లేని ఆచారం తీసుకొని వచ్చి రాష్ట్ర ప్రభుత్వం బంగారు బోణం కార్యక్రమం చేపట్టాలని చూస్తే ఊరుకునేది లేదు అని, నాయకుల తాన అంటే తందాన అంటున్న అధికారులు జాగ్రత్తగా ఉండాలని, ఈరోజు ఈ పార్టీ, రేపు ఇంకో పార్టీ అధికారంలో ఉంటుంది అని ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు ఆలయ సంప్రదాయాలను, నియమాలను మార్చాలని చూస్తే ఖబడ్దార్ అని బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నేతల బృందం ఒరుగల్లు శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ఆలయ ప్రాంగణంలో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వ ..బంగారు బోణం నిర్ణయంనీ తీవ్రంగా ఖండించడం జరిగింది. రావు పద్మ మాట్లాడుతు స్వయంగా దేశ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న సమయంలో



కూడా ఆలయ ఆచార వ్యవహారాలను అనుసరించి పూజలు చేశారు తప్పితే, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల మాదిరి ఆలయ సంప్రదాయాలను, ఆచారాలను మార్చాలని చూడలేదు అని, ఇంకోసారి భద్రకాళీ అమ్మవారి సంప్రదాయాలను, వ్యవహారాలను, అక్షరాలను, మార్చాలని చూస్తే ఊరుకునేది లేదు అని అన్నారు. బంగారు బోణం కార్యక్రమం వాయిద కాదు పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి, బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు తోపుచెర్ల అర్చన మధుసూదన్ రావు, నర్మెట్ట శ్రీనివాస్ రావు గౌడ్, సంద్ర మధు, బొమ్మిసాని అనిల్, ఉడుతల మురళి, రమేష్, ఋత్విక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు కు దూరంగా ఉండాలి

*ఖ. నాగారం జూన్ 22(ప్రభాతవార్త):*

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని నాగారం ఎస్ఐ ఐలయ్య అన్నారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్ పి ఆదేశాల మేరకు మండల పరిధిలో అన్ని గ్రామాలలో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. యువత విద్యార్థులు బాలలు రేపటి దేశ భవిష్యత్తు అని మీలాంటి యువత మాదకద్రవ్యాల బారిన పడి భవిష్యత్తుని అంధకారం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల మన యొక్క నాడీ వ్యవస్థ మన ఆధీనంలో ఉండదు అని తద్వారా శక్తి నిర్వీర్యం అవుతుందని ఇలాంటి వాటి నుండి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

## మచిలీ బజార్లో పేకాట ఆడుతూ పట్టుబడ్డ ఎనిమిది మంది వ్యక్తులు

*జూన్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

విశ్వసనీయ సమాచారంతో హనుమకొండ మచిలీ బజార్ ఏరియాలో ఒక ఇంటి ఆవరణలో పేకాట ఆడుతున్న ఎనిమిది మంది వ్యక్తులను పట్టుకున్నట్టు హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ తెలిపారు. వారి దగ్గర నుండి ఏడు సెల్ ఫోన్లు 13,020 రూపాయలను మరియు మరియు పేకముక్కలని స్వాధీన పరచుకోవడం జరిగింది అని అన్నారు. అనంతరం సిఐ మాట్లాడుతూ చాలామంది ప్రజలు ఇట్టి జూదానికి, మద్యానికి బానిసై అప్పుల పాలై కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. వీరిని పట్టుకున్న ఎస్ఐ కిషోర్ మరియు సిబ్బందిని అభినందించారు.



# అన్నదాతలకు అండగా ఆర్థిక భరోసా

**- హర్షం వ్యక్తంచేస్తున్న రైతులు**

**- ఇప్పటివరకు 211.21కోట్ల నిధులు రైతుల అకౌంట్‌లలో జమ**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగాము :*

దేశానికి వెన్నెముక అయిన రైతన్నను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రారంభించిన రైతు భరోసా పథకంద్వారా జిల్లాలో ఇప్పటివరకు 175563మంది రైతులు లబ్ది పొందారని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు వానాకాలం పంటసాగులో పెట్టుబడి అవసరాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా నిలుస్తూ రైతుభరోసా పథకం ద్వారా అన్నదాతల బ్యాంక్ ఖాతాల్లో ఆర్థిక సహాయం జమ చేస్తున్నదన్నారు. జిల్లాలో వానాకాలం 2025రైతు భరోసాలో భాగంగా పంట పెట్టుబడి సాయం కింద 175563 మంది రైతులకు గాను 211.21కోట్ల నిధులు నేరుగా రైతుల ఖాతాలో జమ కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్లో 215వేల ఎకరాల్లో వరి, 125వేల ఎకరాల్లో పత్తి, 3670ఎకరాల్లో మొక్క జొన్న, 3500ఎకరాల్లో కందులు తదితర పంటలు కలిపి 349930ఎకరాల్లో ఆయా పంటలు సాగు చేసేందుకు రైతులు సమాయాత్తమవుతున్నారని తెలిపారు. ఇందుకోసం 6359మెట్రిక్ టన్నుల యూరియాను, అలాగే సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. నకిలీ విత్తనాలు అమ్మకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.



**- మండలాల వారీగా రైతు భరోసా నిధుల విడుదల వివరాలు..:**

చిల్పూర్ మండలంలో 12,571మంది రైతులకు గాను 14.90కోట్ల రూపాయలు, స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో 14085మంది రైతులకు గాను 15.57కోట్లు, లింగాల గణపురం మండలంలో 14386మంది రైతులకు గాను 18.08కోట్ల రూపాయలు, రఘునాథపల్లి మండలంలో 20077మంది రైతులకు గాను 24.76కోట్ల రూపాయలు, జఫర్గడ్ మండలంలో 14609మంది రైతులకు గాను 16.39కోట్ల రూపాయలు, బచ్చన్నపేట మండలంలో 17431మంది రైతులకు గాను 21.77కోట్ల రూపాయలు, జనగాం మండలంలో 15076మంది రైతులకు గాను 17.86కోట్ల రూపాయలు, నర్మెట్ట మండలంలో 10430మంది రైతులకు గాను 12.51కోట్ల రూపాయలు, తరిగొప్పుల మండలంలో 8048మంది రైతులకు గాను 9.77కోట్లురూపాయలు, దేవరుపుల మండలంలో 16558మంది రైతులకు గాను 20.67కోట్ల రూపాయలు, కొడకండ్ల మండలంలో 9792మంది రైతులకు గాను 11.80కోట్లరూపాయలు, పాలకుర్తి మండలంలో 22500మంది రైతులకు గాను 27.06కోట్ల రూపాయలు జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు.

**- రైతు భరోసా పడింది.. రుణమాఫీ అయ్యింది..: సింగిరెడ్డి సత్తయ్య(ఈరవెన్ను, పాలకుర్తి)**



రైతు భరోసా కింద ప్రభుత్వం నాకు సహాయంచేసింది. నాకు 5ఎకరాల 24గుంటల భూమి ఉండగా తరూ.33,600 రైతుభరోసా కిందసాయంగా నా అకౌంట్‌లో జమ అయ్యాయి. వానాకాలం పంట పెట్టుబడికి ఈ సాయం మాకు ఎంతగానో దోహదపడుతుంది. రైతులపక్షాన నిలబడుతున్న సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు.

**- ఎరువులు, విత్తనాలకు వాడుతాము..: గండ్ల రంగయ్య (శివునిపల్లి - స్టేషన్‌ఘన్‌పూర్)**



నాకు 6.06ఎకరాల భూమి ఉండగా పెట్టుబడి సాయం కింద రూ.36,900 జమ అయ్యాయి. సమయానికి ఎరువులు, విత్తనాలు కొనుకున్నేందుకు గాను ఈ డబ్బు లు ఉపయోగపడుతాయి. పంట పెట్టుబడికి సాయం అందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

# కాంగ్రెస్‌తోనే నిరుపేదల అభివృద్ధి

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**-కాంగ్రెస్ పార్టీలో చేరిన 30 కమ్యూనిస్టు కుటుంబాలు**

*నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదల అభివృద్ధి సాధ్యమవుతుందని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని ఒకటవ వార్డుకు చెందిన కందికట్ల వీరేష్ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీలకు చెందిన 30 కుటుంబాలు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి





ఖండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు పట్టణ ప్రజలకు, గ్రామ ప్రజలకు అందుతున్నాయని అన్నారు. పథకాలను ప్రజలకు అందించేందుకు అందుబాటులో ఉండి అందిస్తున్నామన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టణంలో కనీస సౌకర్యాలు పట్టించుకోలేదని, ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర ఏడాది కాలంలోనే అభివృద్ధి గణనీయంగా జరిగిందన్నారు. పట్టణంలో వీది వీదిన సీసీరోడ్ల నిర్మాణం, సైడు కాల్వల నిర్మాణం జరుగుతుందని అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేశామన్నారు. రైతులకు రెండులక్షల రుణమాఫి, రైతు భరోసా అందించామన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఒకటవ వార్డు ప్రజల కోరిక మేరకు కాలని అభివృద్ధితో పాటు ఇండ్లులేని వారికి ఇండ్లు, ఆరోగ్య పరిస్థితులను కూడా ఆలోచన చేసి ఆదుకుంటామని నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ నిత్యం అందుబాటులో ఉంటుందని అన్నారు. పార్టీలో చేరిన వారిలో పులిపాక రాజేష్, ఎండి.ఆరీఫ్, పులిపాక నాగరాజు, ముప్పారపు రాజేందర్, బాబా, ఎస్‌కె.సర్దాం, మల్లేష్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, మాజీ వార్డు కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవుల త్యాగాలు ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకం

*నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త*



అమరజీవుల త్యాగాలు ఎంతో స్ఫూర్తిదాయకమని సమసమాజ స్థాపననే అమరవీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఎంసిపిఐ(యు) డివిజన్ కమిటీ సభ్యుడు అమరజీవి కుక్కల యాకయ్య సంతాప సభ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యాకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టటం చనిపోవడం సహజమైనప్పటికి కష్టజీవుల కోసం ప్రజా సమస్యల పరిష్కారానికి నీతిగా నిజాయితిగా ఎర్ర జెండా పట్టుకొని కృషి చేసి కడవరకు జీవించిన అమరవీరులకు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దారపు రమేష్, రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, నాగెల్లి కొమురయ్య, కుటుంబ బాబురావు, వంగాల రాగసుధ, కొత్తకొండ రాజమౌళి, దామ సాంబయ్య, మోటం సురేష్, బండారి మల్లేష్, మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీసీ మహాసభలను జయప్రదం చేయాలి

*నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త*



ఈనెల 24న రాష్ట్ర బీసీ మహాసభలను జయప్రదం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల రవి అన్నారు. నర్సంపేట డిపో గేటు ముందు తెలంగాణ ఆర్టీసి బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఎనిమిదవ మహాసభపోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర బీసీ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## సంగమేశ్వర ఆలయ ప్రధాన అర్చకుడికి నివాళ్లర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

*సంగెం, జూన్ 22, ప్రభాతవార్త*



సంగెం మండల కేంద్రంలోని సంగమేశ్వర దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ నాగేశ్వరప్రసాద్ శర్మ శనివారం రోజున తమ స్వగృహంలో అచేతన శివైక్యం పొందిన సందర్భంగా ఈ విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం రోజున ఆయన స్వగృహానికి విచ్చేసి అర్చకస్వామి యొక్క భౌతిక దేహానికి పూలమాలలు వేసి ధర్మారెడ్డి తమ అశ్రునయనాలతో ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుమారుడు ఆలయ పూజారులైన, సంగెం మండల గ్రామ పార్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు అప్పె నాగార్జునశర్మను వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి నేనున్నానంటూ వారికి మనోధైర్యం కల్పించి ఓదార్చారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి వాఖ్యనిస్తూ నాగార్జున శర్మవారు అకాల మరణం పొందడం చాలా బాదాకరమని అతని అర్చక సేవ ద్వారా ఎన్నో కుటుంబాలకు మేలు జరిగిందన్నారు. మేము మాకుటుంబం సమేతంగా సంగమేశ్వరదేవాలయాన్ని సందర్శించినప్పుడు స్వామియొక్క ఆశీర్వచనం ద్వారా మేము మా కుటుంబ సమేతంగా ఆరోగ్యంగా ఉన్నామని ఆయన తెలిపారు. బాదాప్తర్యంగా వ్యక్త పరిచారు. ఈ సంతాప సందర్భంలో జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి, నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, పులుగూరి సాగర్‌రెడ్డి, దూప సమ్మయ్యయాదవ్, మాజీ ఎంపిపిలు బుక్క మలయ్య, కక్కెర్ల సదానందం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూటి సారంగపాణి, కొడూరి సదయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి రంగరాజునర్సింహస్వామి తదితర నాయకులు ఆయన వెంట ఉన్నారు.